ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 27, మే 2026 16 పేజీలు


16వ పేజీలో...

## ఎండ నుంచి జర భద్రం

**అధికారులు, సిబ్బంది రక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలి**

**నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, మే 26 ప్రభాతవార్త

జిల్లాలోని రహదారులపై, పెట్రోలింగ్,




### వరద విపత్తులు ఎదుర్కొనేందుకు పటిష్ట కార్యాచరణ

# ప్రణాళిక సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ప్రాణ, ఆస్తి నష్ట నివారణే ప్రధాన లక్ష్యం
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- లోతట్టు ప్రాంతాలు, ముంపు రహదారులు, బలహీన చెరువు కట్టలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ముంపు గ్రామాలు, కట్ ఆఫ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి
- విద్యుత్ ప్రమాదాలు, పాత భవనాల కూల్చివేతలు, చెట్ల విరుగుడు ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి
- వరదల అనంతరం వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- వరద విపత్తుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, మే26 ప్రభాత వార్త

రానున్న వర్షాకాలంలో సంభవించే వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారు లతో


2వ పేజీలో...

2వ పేజీలో...



# అశ్వాపురంలో హైడ్రామా

**అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహం తొలగింపు**

**ఎన్టీఆర్,దొడ్డి కొమరయ్య విగ్రహాలు కూడా...**

**భగ్గుమన్న దళిత సంఘాలు, అంబేద్కర్ వాదులు**

**మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు, యాదవ సంఘం నేతలు**

**ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో బైఠాయింపు**

అశ్వాపురం,ప్రభాతవార్త, మే 26;

అశ్వాపురంలో అర్ధరాత్రి హై డ్రామా కొనసాగింది. సోమవారం అర్ధరాత్రి హఠాత్తుగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు డి ఈ సతీష్ పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి అశ్వాపురంలోని సెంటర్ డివైడర్ మీద ఏర్పాటు చేసినటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్



## పాఠశాలలు, కళాశాలల్లో భోజన, బ్రేక్ ఫాస్ట్ పథకం అమలుపై..

# ఫోకస్

**విద్యావ్యవస్థ బలోపేతానికై భోజన పథకం**

**కళాశాలల్లో, పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకం సైతం అమలు**

**పెరగనున్న విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం**

**ప్రభుత్వ నిర్ణయం సత్ఫలితాలనిస్తుందని అధ్యాపకులు, తల్లిదండ్రుల ఆశాభావం**

**జూన్ 1న కళాశాలలు, 12న పాఠశాలలు పునఃప్రారంభం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థలో వినూత్న పథకాలను ప్రవేశపెడుతూ అమలుకు చర్యలు తీసుకుంటుంది. గత విద్యా సంవత్సరం జూనియర్ కాలేజీల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లిన నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఫలితాల శాతం కూడా పెరిగింది. గత సంవత్సరం జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణ, తల్లిదండ్రుల సమావేశాల ఏర్పాటు, విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్, ఎఫ్ ఆర్ ఎస్ అమలు, వివిధ రకాల స్లిప్ టెస్ట్ లు నిర్వహించడం తో కొంతమేరకు ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయి. ఎఫ్ ఆర్ ఎస్ తో విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలలకు హాజరయ్యారు. ప్రభుత్వ లక్ష్యం కొంతమేరకు నెరవేరింది.

ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలలను ప్రైవేటు విద్య సంస్థలకు దీటుగా తయారు చేయాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించింది. జూన్ 1న వేసవి సెలవుల


2వ పేజీలో...

# అశ్వాపురంలో హైడ్రామా



**అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహం తొలగింపు**

**ఎన్టీఆర్,దొడ్డి కొమరయ్య విగ్రహాలు కూడా...**

**భగ్గుమన్న దళిత సంఘాలు, అంబేద్కర్ వాదులు**

**మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు, యాదవ సంఘం నేతలు**

**ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో బైఠాయింపు**





**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 26;**

అశ్వాపురంలో అర్ధరాత్రి హై డ్రామా కొనసాగింది. సోమవారం అర్ధరాత్రి హఠాత్తుగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు డి ఈ సతీష్ పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి అశ్వాపురంలోని సెంటర్ డివైడర్ మీద ఏర్పాటు చేసినటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య విగ్రహాలను భారీ యంత్రాల సహాయంతో తొలగించారు. అశ్వాపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించినటువంటి సెంటర్ డివైడర్ మీద తొలుత అంబేద్కర్ వాదులు అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకుని వచ్చి ప్రతిష్ఠించారు. తదుపరి ఎన్టీఆర్ అభిమానులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు, అదే క్రమంలో మండలంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇట్టి విగ్రహాలని సోమవారం అర్ధరాత్రి ఆర్ అండ్ బి శాఖ అధికారులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచి తొలగించి ఆర్ అండ్ బి కార్యాలయం నకు తరలించారు.

**భగ్గుమన్న దళిత సంఘాలు, అంబేద్కర్ వాదులు**

మండల కేంద్రంలో ప్రధాన రహదారి సెంటర్ డివైడర్ పై ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులు తొలగించడాన్ని నిరసిస్తూ దళిత సంఘాల నాయకులు ఆర్ అండ్ బి కార్యాలయంలో బైఠాయించారు.రాత్రికి రాత్రి ఆర్ అండ్ బి శాఖ అధికారులు తొలగించి చెత్తలో వేయడం నిరసిస్తూ దళిత సంఘాలు ఆర్ అండ్ బి కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి దిశా నిర్దేశం చేసారని 85!! ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భారత పౌరులుగా సమాన అవకాశాలు,హక్కులు కల్పించారని, ఈరోజు సమాజంలో అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అని,అంతటి మహానుభావుని విగ్రహాన్ని తొలగించి అంబేద్కర్ ప్రభను తగ్గించాలని చూడటం అవివేకం అన్నారు. అణగారిన వర్గాల కోసం , భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహాన్ని అశ్వాపురం సెంటర్లో ప్రతిష్ఠించటం జీర్ణించుకోలేని కొంతమంది అధికారులను మభ్యపెట్టి అధికారులపై ఒత్తిడి తీసుకొని వచ్చి ఈ ఘాతుకానికి ఒడిగట్టారని వారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఎక్కడి నుంచి తొలగించారో అక్కడే, ఆ స్థానంలోనే ప్రతిష్ఠించాలని వారు డిమాండ్ చేశారు.

**దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని అప్పగించాలని కోరిన యాదవ సంఘం**

అశ్వాపురం మండల కేంద్రంలో సెంటర్ డివైడర్ మీద ప్రతిష్టించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య విగ్రహం తొలగించుటలో యాదవులు స్వచ్ఛందంగా సహకరించారు. ఈ మేరకు మంగళవారం ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో యాదవ సంఘం నేతలు దొడ్డి కొమరయ్య విగ్రహ తొలగింపులో స్వచ్ఛందంగా సహకరించిన యాదవులకు తిరిగి విగ్రహాన్ని అప్పగించవలసిందిగా అశ్వాపురం ఆర్ అండ్ బి శాఖ డిఈ సతీష్ కి అశ్వాపురం యాదవ సంఘం నేతలు వినతి పత్రాన్ని అందజేశారు.

**కనుచూపుమేరలో ఉన్న కనిపించడం లేదా..!**

అశ్వాపురం మండల కేంద్రంలోని సెంటర్ డివైడర్ ఆర్ అండ్ బి శాఖ కార్యనిర్వాహక కార్యాలయానికి కూతవేటు దూరంలో, కనుచూపుమేర లో ఉంటుంది. కానీ కార్యాలయ అధికారులు విగ్రహాలు ప్రతిష్టించిన కొన్ని వారాల దాకా కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదా , లేదా వారికి కనిపించడం లేదా అని అశ్వాపురం మండలంలోని అభ్యుదయవాదులు అభిప్రాయ పడుతున్నారు. కూతవేటు దూరంలో విగ్రహాలు ప్రతిష్టిస్తున్నా ఆరోజు స్పందించని అధికారులు, విగ్రహాలు ఏర్పాటు చేసిన దాదాపు నెల రోజుల తర్వాత స్పందించి ప్రతిష్టించిన నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు అందజేసి వారి నుంచి సంజాయిషీ అడగకుండానే అర్ధరాత్రి ఆ విగ్రహాలు తొలగించడం పై సర్వత్రా అనుమా నాలు వ్యక్తమవుతున్నాయని, మరోపక్క ఆర్ అండ్ బి శాఖ విగ్రహాల తొలగింపు మీద మాత్రమే దృష్టి పెట్టిందా, తన కార్యాలయం ఎదుట ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న ప్రజలకు సంరక్షణ సదుపాయాలు కల్పించడంలో విఫలమైందా అనే అనుమానాలు కూడా ప్రజల్లో లేకపోలేదు. ఏది ఏమైనా ఆర్ అండ్ బి శాఖ క్షేత్రస్థాయి అధికారులు కార్యాల యానికి పరిమితమయ్యారని, ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నా, శాఖ పరిధిలో ఉన్నటువంటి స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నా వాటిపై కనీసం చిత్తశుద్ధి లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి

**బయ్యారం,మే26,ప్రభాతవార్త:**

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని జగ్గతండా ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత పదిరోజుల్లోనే మూడవ సారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. పెట్రోల్‌పై లీటరుకు 2.61రూపాయలు, డీజిల్‌పై 2.71 రూపాయలు పెంచడంతో గత పది రోజుల్లో లీటర్ పెట్రోల్ రూ.7.38పెట్రోల్, డీజిల్‌పై రూ.7.49పైసలు పెంచడం దారుణమన్నారు.

ఒక వైపు దేశ ప్రధాని మోడీ ప్రజలకు పొదుపు చేయాలని చెప్పి ఆయన మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఏమిటని ప్రశ్నించారు.

చమురు సంస్థల ఒత్తిడితో పెట్రోల్, డీజిల్ ధరలను కనీసం రూ.15వరకు పెంచడానికి సిద్ధమైనట్లు వస్తున్న వార్తలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు.

ఇతర ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు, నిత్యవసర వస్తువుల ధరలతో పాటు అన్ని రకాల సరకుల ధరలు మరింత పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భోజన, బ్రేక్ ఫాస్ట్ పథక అమలుపై అధికారుల ఫోకస్

మొదటి పేజీ తరువాయి..

అనంతరం జూనియర్ కళాశాలలు పున ప్రారంభం కానున్నాయి. నాటినుండి మధ్యాహ్నం భోజనం తో పాటు విద్యార్థులకు అల్పాహారము, పాలు అందించాలని ఈనెల 23న నిర్వహించిన క్యాబినెట్ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ కళాశాలల బలోపేతానికై ప్రభుత్వము భోజన పథకాన్ని అమలు చేసేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతము ఉదయము కళాశాలలకు వచ్చిన విద్యార్థులు మధ్యాహ్న సమయంలో ఇంటి ముఖం పడుతున్నారు. అదే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తే కాలేజీల్లో భోజనం చేసి మధ్యాహ్నం తర్వాత తరగతులకు కూడా హాజరయ్యే అవకాశం ఉంటుంది. దీంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. క్లాసులు మిస్ కాకుండా రెండు పూటలా తరగతులకు విద్యార్థులు హాజరు కావచ్చు. అంతేకాకుండా ఉదయం అల్పాహారం అందించనున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం కళాశాలలకు వచ్చిన విద్యార్థులు సాయంత్రం కళాశాలల సమయం ముగిసేంతవరకు ఉండవచ్చు. ఈ ఉద్దేశంతోనే ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాన్ని లెక్చరర్లు, మేధావులు, విద్యావంతులు, తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. వేసవి సెలవుల్లో ఆ తర్వాత జూన్ మాసంలో లెక్చరర్లు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ 10వ తరగతి విద్యార్థులను, తల్లిదండ్రులను కలుస్తూ ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరాలని కోరుతున్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన తో పాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని పేర్కొంటూ విద్యార్థులను చైతన్య పరుస్తూ కాలేజీల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. వచ్చే విద్యా సంవత్సరానికి ఇప్పటినుంచే ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో మధ్యాహ్న భోజనం అమలు, అల్పాహారం అందించే విషయాన్ని విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేయడంతో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరిగి ప్రభుత్వ జూనియర్ కాలేజీలు బలోపేతం అయ్యే అవకాశం మెండుగా ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో కొన్ని జూనియర్ కాలేజీల్లో హాస్టల్ వసతి కూడా ఉంది. హాస్టల్ సౌకర్యం ఉన్న కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇక మధ్యాహ్నం భోజనం, అల్పాహారం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఆయా పాఠశాలల్లో తయారుచేసి విద్యార్థులకు అందించాలా లేదా ఒకే చోట వంటశాల ఏర్పాటు చేసి బ్రేక్ ఫాస్ట్ తయారు చేసి ఆయా పాఠశాలలకు సరఫరా చేయాలా అనే అంశాలపై ఆలోచన చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభించే లోపు ఒక నిర్దిష్టమైన నిర్ణయానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సోమవారం దోష, చట్నీ, చపాతి, కూర అందించనున్నారు. మంగళవారం రెండు ఇడ్లీలు ,సాంబారు, జావ అందిస్తారు. బుధవారం రెండు పూరీలు అందులోకి ఆలుగడ్డ కుర్మా అందిస్తారు. గురువారం రెండు ఇడ్లీలు, సాంబారు, జావ అందిస్తారు. శుక్రవారం మిల్లెట్ ఉప్మా, పొంగల్, పాలు అందజేస్తారు. శనివారం రెండు బొండాలు, చట్నీ, రాగి జావ అందించనున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య తో పాటు హాజరు శాతం కూడా పెరగనుంది.

## వరద విపత్తులు ఎదుర్కొనేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ..గతంలో ఖమ్మం జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని పేర్కొన్నారు.వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వరదల సమయంలో అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందు గానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవుతాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.సంబంధాలు తెగిపోయే గ్రామాల్లో అవసరమైన నిత్యావసర వస్తువులు ముందుగానే తగినంత నిల్వ ఉంచాలని సూచించారు. కమ్యూనికేషన్ కోసం ప్రత్యేక వ్యక్తిని నియమించాలని ఆదేశించారు. అన్ని పెట్రోల్ బంకులను అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పర్ణశాల గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో దాడి చేసి ఇసుక ట్రాక్టర్లను దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ కి తరలించారు చిన్న బండి రేవు గ్రామానికి చెందిన గోనె బాలకృష్ణ పెద్ద నల్లబెల్లి గ్రామానికి చెందిన కనితి జంపన్న అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందుతులు అరెస్టు

### ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకృష్ణ

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**



వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్టు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.మంగళవారం టేకులపల్లి వంతెన వద్ద ఎస్సై వి. రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా గత కొంతకాలం నుండి ఖమ్మంలో రెండు మోటార్ సైకిల్, రెండు ఆటోలు దొంగిలించినట్లు తెలిపారు. వీటి విలువ సుమారుగా 3,30,000 ఉంటుందని తెలిపారు. ఖమ్మం బైపాస్ రోడ్ లో సిపిఐ ఆఫీస్ వద్ద ఒక మోటార్ సైకిల్ ను రెండవది ఖమ్మం బాలాజీ నగర్ లో లిటిల్ స్టార్ హాస్పిటల్ వద్ద ఒక ఆటోను, మూడోది ఖమ్మం బ్రాహ్మణ బజార్లో ఒక ఇంటి ముందు ఉన్న పల్సర్ మోటార్ సైకిల్ ను, మరియు ఖమ్మం నెహ్రూ నగర్ లో లీవిళి హాస్పిటల్ ముందు ఆగి ఉన్న ఒక ఆటోను దొంగిలించినావని నేరాన్ని అంగీకరించారని పేర్కొన్నారు.నిందితులు ఖమ్మం పెద్ద తండాకు చెందిన ఆటో డ్రైవర్లైన నునావత్ సాయికుమార్, బానోత్ సాయికుమార్, వియం బంజరకు చెందిన రేపల్లి శ్రీను !!రాజు ఇతని పై గతంలో కూడా ఖమ్మం ఒకటవ టౌన్ పరిధిలో రెండు దొంగతనాలు చేశాడని తెలిసిందన్నారు. రెండు ఆటోలు, రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకొని వారిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరు పరిచినట్లు తెలిపారు.

## బర్లీ ఫీట్ ఏరియాలో వ్యక్తి మృతి మచిలీపట్నం వాసిగా గుర్తింపు

**కొత్తగూడెం క్రైమ్, మే 26 ప్రభాతవార్త:**



కొత్తగూడెం స్థానిక సమాచారం ప్రకారం బర్లి ఫీట్ ఏరియాలో అద్దెకి ఉంటున్న తోట రాంబాబు అనే వ్యక్తి రైస్ గ్రాండ్ హోటల్ లో క్లీనర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పని పూర్తి చేసుకొని ఝాన్సీ హాస్పిటల్ దగ్గర ఉన్న తన నివాసం ఉండే రూమ్ కి వెళ్తున్న సమయంలో మెట్ల దగ్గర పడి ఉండగా, స్థానికులు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లారు. డాక్టర్ పరీక్షి ంచి అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ఈ విషయం గురించి మంగళవారం ఉదయం కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకొని అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వెల్లడించిన వివరాల ప్రకారం తోట రాంబాబు వయసు సుమారు (50 నుండి 55 సంవత్సరాలు), చామన చాయి రంగు, మెడలో జంధ్యం కలిగి మచిలీపట్నానికి చెందిన వ్యక్తిగా తెలుపడం జరిగింది. మృతుని గురించి ఏదైనా పూర్తి సమాచారం తెలిసినచో 8712682017, 8712682020 నెంబర్లకు తెలియజేయవలసిందిగా పోలీసులు కోరారు.

## నల్లివారి గూడెంలో యువతి అదృశ్యం

### కేసు నమోదు

**ములకలపల్లి, మే 26 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నల్లివారి గూడెం గ్రామానికి చెందిన ఓ యువతి అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ములకలపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎస్.కె. నిషాన్ (19 ) ఈ నెల 22వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి అనంతరం రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో నిద్రపోయింది.అయితే అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో ఆమె తల్లి ఎస్.కె. నిషాద్ బి మేల్కొని చూడగా కుమార్తె మంచంపై కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించినప్పటికీ యువతి ఆచూకీ లభించలేదు.నాలుగు రోజులుగా వెతికినా ఫలితం లేకపోవడంతో మంగళవారం యువతి తల్లి ములకలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మధుప్రసాద్ తెలిపారు.

## వడదెబ్బ కారణంగా జబ్బా రామనాధం మృతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 26:**

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామ పంచాయతీ బచ్చల కోయగూడెం గ్రామానికి చెందిన జబ్బా రామనాధం (55) సుధాకర్ వడదెబ్బ కారణంగా మంగళవారం మృతి చెందాడు. బంధువులు తెలిపిన సమాచారం ప్రకారం మే 23వ తేదీన రామనాధం వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురయ్యాడని చెప్పారు. వైద్యం కోసం సోమవారం కొత్తగూడెంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు వరంగల్ నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం రామనాధం మృతి చెందినట్లు బంధువులు వెల్లడించారు. వడదెబ్బతో రామనాధం మృతి చెందినట్లు భార్య అనసూర్య స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం రామనాధం మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**ఖమ్మం క్రైమ్,మే 26,ప్రభాత వార్త:**



జిల్లాలో తీవ్ర ఎండల ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో వడదెబ్బకు మరో వ్యక్తి బలయ్యాడు. ఖమ్మం నగరంలోని శాంతినగర్‌కు చెందిన గొబ్బి జాన్ పీటర్ (62) మంగళవారం వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇటీవలి రోజులుగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆయన అస్వస్థతకు గురికాగా, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తగినంత నీరు, ద్రవ పదార్థాలు తీసుకుంటూ వడదెబ్బ నుంచి రక్షణ పొందాలని అధికారులు సూచించారు.

## గ్రామ పంచాయితీ సిబ్బంది మృతిబాధిత కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం

**కారేపల్లి మే 26 ప్రభాతవార్త**



సింగరేణి మండలం రేలకాయలపల్లి గ్రామ పంచాయితీలో సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న పాయం వెంకటనరసయ్య సోమవారం మృతి చెందగా గ్రామ పంచాయితీ సర్పంచ్ పాలకవర్గం ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబానికి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వెంకట్ నర్సయ్య మృతి కుటుంబానికి తీరని లోటని కుటుంబ సభ్యులు అదే ఏర్పడవద్దని అండగా ఉంటామని పాలకవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంల గ్రామ సర్పంచ్ తేజావత్ శిరీష రమేష్ ఉపసర్పంచ్ జర్పుల కస్న పంచాయితీ కార్యదర్శి డి రమేష్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళకు ఇంటి నిర్మాణం కోసం గుడిపూడి చేయూత

### 50 వేల రూపాయలతో గది ఏర్పాటుకు సహాయం

**కారేపల్లి మే 26 ప్రభాతవార్త**



తలదాచుకునేందుకు ఎలాంటి గృహ వసతి లేకపోవడంతో రేకులు ఏర్పాటు చేసుకొని తడికలు కట్టుకొని నివసిస్తున్న వృద్ధ మహిళకు పడుతున్న ఇబ్బందులను గ్రహించి "నేనున్నాను "అంటూ బాధితురాలికి బాసటగా నిలిచి 50 వేల రూపాయల ఆర్థిక సహాయంతో గది నిర్మాణానికి గేటు కారేపల్లి కి చెందిన ఎన్నారై కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు ముందుకొచ్చారు. గేట్ కారేపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో నివసిస్తున్న కాకాటి కళావతి ఇంటికి సోమవారం దాత గుడిపూడి తిరుమలరావు తోపాటు పలువురు బాధితురాలు కోరిక మేరకు గది నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ బాధితురాలికి కళావతి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన నిర్మాణం చేపట్టుకోలేని స్థితిలో ఉన్నందున నివసించేందుకు ఒక గది నిర్మాణం పూర్తి చేసి ఇస్తానన్నారు. నిరుపేద బలహీన వర్గాలకు బాసటగా నిలుస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిర్విరామంగా పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి నర్సయ్యగుడిపూడి తిరుమల రావుజక్కుల కుమార్‌కందుల శ్రీనివాసరావు (ఉప సర్పంచ్) షేక్ హాజేమియాచెరుకూరి రామారావుకాకతి సుదర్శన్సామినేని తిరుపతి రావుమంద రామారావువల్లభినేనిచంద్రశేఖర్ బండ మల్లయ్య పొట్లకాయల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలం లో ఇరువురు మృతి

**కారేపల్లి, మే 26 ప్రభాతవార్త**



సింగరేణి మండలంలో మంగళవారం వడదెబ్బతో ఇద్దరు గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు మృతి చెందారు. దుబ్బ తండా గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ రమేశ్ (39) డోర్నకల్ వెళ్లి తిరిగి వస్తూ పుల్లూరు గ్రామ సమీపంలో వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రేలకాయలపల్లికి చెందిన పాయం వెంకట నరసయ్య (52) అనారోగ్యానికి గురై మృతి చెందాడు. దీంతో స్థానిక సర్పంచ్, కార్యదర్శి తక్షణ సహాయం కింద మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## బాల్య వివాహాలను అరికడదాం బాలల బంగారు భవిష్యత్తుకు పాటుపడదాం

### ముచ్చర్ల సర్పంచ్ లూసీ పిలుపు

**కామేపల్లి, మే 26 ప్రభాతవార్త:**

బాల్య వివాహాలను అరికట్టి బాలల బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని బాల్య వివాహాల నియంత్రణ ప్రాధాన్యతను,బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించి చైతన్యపరిచారు.అనంతరం ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పరిశుభ్రత కార్యక్రమాలను గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, వైద్య సిబ్బంది,అంగన్వాడీ టీచ ర్లు,పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,యుక్త వయసు బాలికలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో కరెంటు వైర్ గండం

**- ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని వ్యాపారుల విలవిల**

**- ప్రమాదకరంగా విద్యుత్ తీగలు**

**- నూతన వైర్ల ఏర్పాటుకు అంచనా వేసాం**

**- త్వరితగతిన పనులు పూర్తి చేస్తాం**

**- విద్యుత్ శాఖ ఏఈ రాజారావు**



భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోనే అత్యంత రద్దీగా ఉండే యూబీ రోడ్డులోని బస్టాండ్ వెనుకకు వెళ్లే మార్గ జంక్షన్ ప్రస్తుతం ఒక డెత్ జోన్ లా మారింది. ఇక్కడ తలదాచుకున్న విద్యుత్ తీగలు ఎప్పుడు తెగి నెత్తిన పడతాయో తెలియక స్థానిక వ్యాపారస్తులు, నిత్యం ప్రయాణించే వేలాది మంది ప్రజలు గుండెచేత పట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు.

**- నిత్యం రద్దీ.. నిలువెల్లా భయం**

యూబీ రోడ్డు జంక్షన్ అంటేనే నిమిషానికి వందలాది వాహనాలు, వేలాది మంది భక్తులు, స్థానికులు తిరిగే కూడలి. ఇక్కడే బస్టాండ్ వెనుక వైపునకు వెళ్లే ప్రధాన మార్గం ఉండటంతో నిత్యం వ్యాపార లావాదేవీలతో కళకళలాడుతుంటుంది. అయితే, ఈ జంక్షన్ పైనుంచి వెళ్లే విద్యుత్ లైన్లు మాత్రం మృత్యుపాశాల్లా వేలాడుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతంలో పలుమార్లు విద్యుత్ వైర్లు తెగి రోడ్డుపై పడ్డాయి. అదృష్టవశాత్తూ ఆ సమయాల్లో జనసంచారం కాస్త తక్కువగా ఉండటం లేదా అప్రమత్తంగా వ్యవహరించడంతో సరిపోయింది కానీ, లేదంటే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు వాపోతున్నారు. ప్రతిసారీ అదృష్టం వరించే రాదని, ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే బాధ్యులెవరని ప్రశ్నిస్తున్నారు.



**- 8 వైర్లు.. 16 జాయింట్లు..**

ఇక్కడ విద్యుత్ తీగల దుస్థితిని చూస్తే అధికారుల నిరక్ష్యం ఇట్టే అర్థమవుతుందని, కేవలం 8 వైర్లు ఉన్న ఈ లైన్ లో ఏకంగా 16 జాయింట్లు (అతుకులు) వేసి కాలక్షేపం చేస్తున్నారని వ్యాపారస్తులు వాపోతున్నారు. నాసిరకం మెయింటెనెన్స్ కారణంగా, కాస్త గాలి వీచినా లేదా ఎండ తీవ్రత పెరిగినా ఈ జాయింట్లు ఊడిపోయి వైర్లు తెగిపడుతున్నాయి. కొత్త వైర్లు వేసి శాశ్వత పరిష్కారం చూపాల్సింది పోయి, తెగిన ప్రతిసారీ మళ్లీ ముడి వేసి చేతులు దులుపుకోవడంపై స్థానిక వ్యాపారస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- షాపుల్లో కూర్చోవాలంటేనే భయమేస్తోంది**

**- ఎలిపే ఉదయ్ కుమార్ ( వ్యాపారస్తుడు)**

"ఇక్కడ వ్యాపారం చేయాలంటేనే వణికిపోతున్నాం. ఎప్పుడు ఏ వైర్ తెగి నెత్తిన పడుతుందో తెలియదు. ఇప్పటికే చాలాసార్లు వైర్లు తెగి కింద పడ్డాయి. దేవుడి దయ వల్ల ప్రాణాలతో బయటపడ్డాం. కస్టమర్లు కూడా ఇక్కడికి రావడానికి భయపడుతున్నారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి కొత్త వైర్లు వేయాలి.

**- నూతన వైర్ల ఏర్పాటుకు అంచనా వేసాం**

**- విద్యుత్ శాఖ ఏఈ రాజారావు**

యూపీ రోడ్డు ప్రధాన కూడలి వద్ద విద్యుత్ వైర్లు అతుకులుగా ఉన్న విషయం మా దృష్టికి వచ్చింది. వేసవి తాపం కారణంగా అదే లైన్ లో ఉన్న ఆసుపత్రులను దృష్టిలో ఉంచుకొని నూతన వైర్లు అమర్చడంలో కొంత జాప్యం జరిగింది. నూతన వైర్లు అమర్చాలంటే సుమారు ఒకటి లేదా రెండు రోజులు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. ఈ అంతరాయం కారణంగా ఆస్పత్రిలోని రోగులు తీవ్ర ప్రభావానికి గురవుతారు. అందుకని ఆ లైన్ మినహా పట్టణంలోని అన్ని వీధుల్లో నూతన వైర్లను అమర్చాం. యుబి రోడ్ కూడలిలో నూతన వైర్ల ఏర్పాటుకు రూ.40 వేలు వ్యయమును అంచనా వేశాం. అవి మంజూరు కాగానే జూన్ మొదటి వారంలో నూతన వైర్లను అమర్చి నాణ్యమైన విద్యుత్ ను అందిస్తాం.




# ట్రాన్స్‌ఫార్మర్లకు కూలింగ్ ట్రీట్‌మెంట్



భద్రాచలం టౌన్,ప్రభాతవార్త : భానుడి భగభగలకు భద్రాచలం ప్రాంతం నిప్పుల కుంపటిలా మారింది. భాష్పీభవన స్థానాన్ని దాటుతూ 48 డిగ్రీలకు పైగా నమోదవుతున్న రికార్డు స్థాయి మండుటెండలకు జనం విలవిల్లాడుతున్నారు. ఈ తీవ్రమైన వేడికి తోడు లోడ్ పెరగడంతో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు వేడెక్కిపోయి, తరచూ ఫ్యూజులు పోవడం, సాంకేతిక అంతరాయాలు కలగడం సర్వసాధారణంగా మారింది. అయితే, వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకూడదనే లక్ష్యంతో భద్రాచలం విద్యుత్ శాఖ సిబ్బంది ఎండను సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ల పనితీరుకు అత్యంత కీలకమైన, గుండెకాయ లాంటి ఎర్త్ పైపులు ఎండిపోకుండా ఉండేందుకు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎండ తీవ్రత వల్ల ఎర్త్ రెసిస్టెన్స్ దెబ్బతినకుండా, ట్రాన్స్ ఫార్మర్ల లోడ్‌ను తట్టుకునేలా ఆ పైపులకు నిరంతరం నీళ్లు పడుతూ వాటిని చల్లబరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ శ్రీను, లైన్మెన్ త్రినాద్ రెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ రేట్లు వెంటనే తగ్గించాలి: సిపియం

సారపాక,ప్రభాతవార్త : బూర్గంపాడు మండలం సారపాక బస్టాండ్ సెంటర్లో పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించాలని నిరసన,ఆందోళన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విచ్చలవిడిగా రెచ్చిపోయి ప్రజల పైన భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన కానుంచి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు నిరుద్యోగం బజారున పడుతున్నారని,చదువుకున్న విద్యార్థులు అనేకమైన తప్పుడు మార్గాలలో నడుస్తున్నారని వాపోయారు.కాబట్టి ప్రజలందరూ కూడా పోరాటాలు ఉద్యమంలోకి రావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్ కె అబిద, భయ్యా రాము, గుంటుక కృష్ణ ,పాండవుల రామనాథం, కనకం వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాలతోనే గిరిజన హక్కులు సాధ్యం

**- సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా**



బూర్గంపహాడ్ , ప్రభాతవార్త: గిరిజనుల హక్కులు సాధించుకోవాలంటే పోరాటాలే శరణ్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పుసాక రాజీవ్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ గిరిజన సంఘం మండల మహాసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ముందుగా పతాక ఆవిష్కరణ చేసి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు కనీస అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమైయ్యాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్లమల గిరి ప్రసాద్ నాయకత్వాన పాల్వంచ ప్రాంతానికి చెందిన గిరిజన కమాండర్ సోయం గంగులు సాగించిన పోరాట స్ఫూర్తితో గిరిజన యువతి యువకులు తమ తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నేటికీ గిరిజన గ్రామాల్లో హరహదారులు, విద్యుత్, విద్య, వైద్యం మరియు త్రాగునీరు వంటి కనీస అవసరాలు తీర్చడంలో పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిర్వహించే పోరాటాలలో గిరిజన యువతి యువకులు పాల్గొని గిరిజన హక్కులను సాధించుకోవడంలో ముందుండి పోరాటం నిర్వహించాలని కోరారు. అదేవిధంగా గిరిజన గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల గిరిజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులుముప్వ వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరరావు పాల్వంచ మండల కార్యదర్శి పూర్ణ సిపిఐ నాయకులు గుత్తుల సత్యనారాయణ సిపిఐ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి చారి.కుంజ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**- ఉపాధి కార్మికులను రెండు సార్లు ఫోటోలు తీసే పద్దతి రద్దు చేయాలి**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన వీబీజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని ఉపాధి కార్మికులను రెండు సార్లు ఫోటోలు తీసే పద్ధతి రద్దు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు మంగళవారం మొలకపాడు గ్రామంలోనున్న వైఎస్ఆర్ భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం నాల్గవ మండల మహాసభ మర్మం చంద్రయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది ఈ మహాసభలో కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు పని ప్రదేశాల్లో మంచినీరు టెంట్లు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు 200రోజుల పని 600 రూపాయల వేతనం ఇవ్వాలని కోరారు కొలతల పద్దతి తో ఉపాధి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బందెల చంటి మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేదింపులు దాడులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామీణ కార్మికులకు ఉపాధి కార్మికులకు పోడు సాగుదారులకు అండగా తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం పోరాడుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య చిలకమ్మ జిల్లా కమిటీ సభ్యురాలు రాజేశ్వరి జిల్లా కమిటీ సభ్యులు సోయం వీర్రాజు మహేందర్ అర్జున్ పర్శిక నర్సింహారావు కొర్స నాగరాజు అపక రంగయ్య సోయం క్రిష్ణమూర్తి గట్టుపల్లి వెంకటేశ్వర్లు కల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, అరటిపండ్ల పంపిణీ..

**- రోజుకు రూ.500 వేతనం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు డిమాండ్**

ములకలపల్లి, మే 26 ప్రభాతవార్త :





తీవ్ర ఎండల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు అండగా నిలిచేందుకు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంగళవారం మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఆయన మజ్జిగ ప్యాకెట్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడిన తాటి వెంకటేశ్వర్లు వారి పనుల తీరు, వేతనాలు, పని దినాల గురించి ఆరా తీశారు. అలాగే గ్రామ సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండుతున్న ఎండల్లో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేశామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం కూలీలకు అందుతున్న వేతనం సరిపోవడం లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీల రోజువారీ వేతనాన్ని రూ.500లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరు కిషోర్, మాజీ సర్పంచ్ బైటి రాజేష్, పోతుగంటి లక్ష్మణ్, తాటి ప్రవీణ్, ఆదిమూలం యాదగిరి, కందుకూరి సత్యనారాయణ, దేవేంద్ర తదితర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో సమ్మక్క-సారలమ్మ ప్రతిష్ఠ మహోత్సవాలు

పాల్వంచ, మే 26 (ప్రభాతవార్త):



పాల్వంచ మండలంలోని పుల్లయ్యగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సమ్మక్క-సారలమ్మ ప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు వివరాలు వెల్లడించారు. మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి ముస్తాబు చేయడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహోత్సవాల తొలి రోజు మే 27న ఉదయం మంగళవాయిద్యాల నడుమ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. గౌరీదేవతల పూజలు, బోనాల సమర్పణ, సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాత్రి వేళల్లో భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించనున్నాయి. రెండో రోజు మే 28న ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, ఒడి బియ్యం కార్యక్రమం, అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు. అమ్మవారికి ప్రత్యేక కళ్యాణోత్సవం జరగనున్న నేపథ్యంలో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని ఆలయ కమిటీ పేర్కొంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. చివరి రోజు మే 29న గంగస్నానం, ప్రత్యేక నైవేద్యాలు, తీర్థప్రసాదాల పంపిణీతో పాటు ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమాల విజయవంతానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు సహకరించాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## మంత్రి పొంగులేటి ని కలిసిన కొత్తగూడెం ఐఎన్టియుసి నాయకులు

రుద్రంపూర్, మే 26 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలోని కార్మిక సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కొత్తగూడెం ఐఎన్టియుసి నాయకులు మంగళవారం రోజున హైదరాబాద్ క్యాంప్ ఆఫీస్ లో కలిశారు. కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యలపై ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి కార్మికుల సమస్యలను వివరించడం జరిగినది. ముఖ్యంగా మంత్రి కి వివరించిన కార్మిక సమస్యలు ప్రధానంగా... కొత్తగూడెం ఏరియా లో ఏర్పడ్డ సర్ ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను అండర్ గ్రౌండ్ లో పనిచేసే జనరల్ అసిస్టెంట్ లతో భర్తీ చేసే విధంగా చూడాలని, ప్రధానమైన సమస్య సొంత ఇంటి పథకాన్ని సింగరేణి సంస్థలో పనిచేయుచున్న కార్మికులందరికీ సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలనీ మంత్రి, ఎంపీ లకు, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ రాష్ట్ర మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ కు స్వయంగా కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలపై మంత్రి సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రూ తో ఫోన్ లో మాట్లాడడం జరిగినది. వెంటనే స్పందించిన డైరెక్టర్ (పా) సమస్యలను పరిష్కారం చేస్తానని మంత్రి కి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, ఊకంటి గోపాల్ రావు, కార్పొరేట్ ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబరావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య, వై శంకర్, మధు, వలస కుమార్, నాగరాజు, వల్లాల సాంబమూర్తి, నామాల శ్రీనివాస్, జల్లి కిరణ్, లగ్గాల అజయ్, వాల్యన్, వినోద్, రవికాంత్, ఎం బాలు, అశోక్, ఉమర్ ఫరూక్, వాసంత్, శ్రావణ చారి, సొప్పరి మహేష్, కె మహేష్, ఉపేందర్, కాశిమ్ గోపి, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి పొంగులేటి ఆదేశాలతోనే పాల్వంచలో భూసమస్యలకు పరిష్కారం

**- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, మే 26 ప్రభాతవార్త:



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతోనే పాల్వంచలోని భూసమస్యలకు పరిష్కారం జరుగుతున్నదని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ ప్రాంతానికి చెందిన 2వ డివిజన్ (ప్రశాంతి నగర్), 45వ డివిజన్ (కొమ్ముగూడెం), 31వ డివిజన్ (పాలకొయ్య తండా), 32వ డివిజన్ గాంధీనగర్ (నవ భారత్) డివిజన్.. లలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ స్థాయి సమావేశాల్లో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా భూసమస్యల పరిష్కారానికై ఇచ్చిన హామీల పరిష్కారానికై కట్టుబడి ఉన్నదన్నారు. పాల్వంచ ప్రజలను ఆవేదనకు గురి చేస్తున్న 999, 817, 727, 444 సర్వే నెంబర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి చొరవ చూపిస్తున్నారనీ అన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు మాలంపాటి భవిత, దంతేబోయిన నరేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, నరహరి, కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్, మాలంపాటి కిరణ్, చంటి, భరత్, దప్పు రాము, తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బరిలో ఏనుగుల వెంగళరావు

**- వెంగళరావు కుటుంబం కాంగ్రెస్ పార్టీకి అంకితం**

లక్ష్మీదేవిపల్లి, మే 26 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భరి లో ఏనుగుల వెంగళరావు పోటీలో ఉన్నారు, వెంగళరావు కుటుంబం కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటూ అధికారంలో ఉన్న లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కి కట్టుబడి గా ఉంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారు, ఏనుగుల వెంగళరావు కాంగ్రెస్ పార్టీ లోఒక సామాన్య కార్యకర్తగా ఉంటూ మండలంలో ఉన్న ముప్పై రెండు గ్రామపంచాయితీ లో మంచి పట్టు సంపాదించి అనునిత్యం పార్టీ యొక్క ఔనిత్యాన్ని చాటి చెప్తూ మండలంలో మంచి పేరు సంపాదించుకున్నారు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు వెంగళరావు, అదే విధంగా పార్టీ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమములో కూడా మండలంలో ఉన్న ముప్పై రెండు గ్రామపంచాయితీ లో కీలకంగా అత్యధిక



సభ్యత్వాలు చేసిన ఘనత కూడా ఉంది. నీతి నిజాయితీ పరుడు, సేవతాత్పరుడు, సౌమ్యుడు, మండలంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అన్ని కుల సంఘాల నాయకులు, ముప్పై రెండు గ్రామపంచాయితీ సర్పంచులు, వార్డు నంబర్లు అందరూ కూడా ఏనుగుల వెంగళరావు లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావాలని కోరుకుంటున్నారు, పార్టీ అధిష్టానం కూడా వెంగళరావు కి మొగ్గుచూపుతుంది.

# డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె ఆగదు: వీవోఏలు

**- 26 వేల గౌరవ వేతనం, పీఆర్సీ అమలు చేయాలి**

**- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**- బూర్గంపహాడ్‌లో వీవోఏల నిరసన**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను ఒప్పుకునే వరకు సమ్మెను కొనసాగిస్తామని ఐకేపీ వీవోఏలు స్పష్టం చేశారు. కష్టానికి తగ్గ ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వీవోఏ జేఏసీ పిలుపు మేరకు 6వ రోజు సోమవారం బూర్గంపహాడ్ తహసీల్దార్ కె.ఆర్.కె.



ప్రసాద్‌కు వీవోఏలు న్యాయమైన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. వివో ఏల ప్రధానమైన డిమాండ్లు వీవోఏలకు రూ.26,000 గౌరవ వేతనం, పీఆర్సీ అమలు చేయాలి.వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ప్రమాద భీమా రూ.20 లక్షలు, ఆరోగ్య భీమా రూ.10 లక్షలు కల్పించాలి.అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలి. ట్యాబులు ఇచ్చి నెట్ సౌకర్యం కల్పించాలి. జీతాలు నేరుగా వీవోఏల అకౌంట్లలోనే వేయాలి.ఆన్‌లైన్ రిపోర్టులు, గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలి. జీవో నంబర్ 58ను సవరించాలి. అభయ హస్తం డబ్బులను పొదుపు సంఘాలకు ఇవ్వాలి.ఈ సందర్భంగా వీవోఏలు మాట్లాడుతూ, "15 ఏళ్లుగా సేవ చేస్తున్నాం. అయినా కనీస వేతనం లేదు, ఉద్యోగ భద్రత లేదు. రూ.5,000తో కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షురాలు నిర్మల, కోశాధికారి సావిత్రి, పద్మ, శ్రీలక్ష్మి ్మ, సుబ్బమ్మ, నాగమణి, పాటు మండలంలోని 62 మంది వీవోఏలు పాల్గొన్నారు.




# పంట అవశేషాలు కాల్చకుండా, నేలలో కలియదున్నాలి..

**- సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర**

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామంలో వరి, మొక్కజొన్న, పంటల కోత అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా, నేలలో కలియదున్నడం ద్వారా కలిగే ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో రైతులకు వివరించారు.మొక్కజొన్న, వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. పంటలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాదు, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నాయి.ముఖ్యంగా అవశేషాలు కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయి.విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గవుతున్నాయి. మరో ముఖ్య విషయం ఏమిటంటే ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయే ప్రమాదముంది.నకిలీ విత్తనాల పట్లరైతులు అప్రమత్తంగా ఉండాలి వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్లు వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోండి, బిల్లుపై డీలర్ మరియు రైతు సంతకాలు ఉండాలి. బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోండి, అవసరం అయినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుంది. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి కొనుగోలు చేయవద్దు, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వండి.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలి

**- యువతకి కౌన్సెలింగ్ ఇచ్చిన గౌరవరం సర్పంచ్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

చదువు మధ్యలో మానేసి ఎటువంటి లక్ష ్యం లేకుండా చరవాణితో సమయం గడుపుతూ తల్లిదండ్రుల మాటలు పట్టించుకోకుండా జీవితాలను పాడుచేసుకుంటున్న యువత మానసిక స్థితిని వాతావరణ పరిస్థితులను అర్థం చేసుకొని గౌరవరం గ్రామపంచాయతీ సర్పంచ్ రవివర్మ కలత చెంది గ్రామపంచాయతీ లోని యువతకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు వివరాల్లోకి వెళితే దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్యామల రవివర్మ అధ్యక్షతన ప్రతి మనిషి జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని యువతకు మార్గదర్శకం చూపుతూ తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు బడి మానేసిన పిల్లల్ని,యువత విద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ రవివర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను పెద్దలను గౌరవించాలని వారి మాటలను గౌరవించి జీవితంలో నిర్దిష్టమైన లక్ష ్యంతో ముందుకు వెళ్ళి స్థిరపడాలని అన్నారు చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిసై




జీవితాలను పాడు చేసుకోవద్దు అని సూచించారు మార్గదర్శకాలు ఇవ్వడమే గాక యువత ఎదుగుదలకు గ్రామ పంచాయతీ సహకారం ఉంటుంది అని హామీ ఇచ్చారు తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తన పట్ల శ్రద్ధ చూపడంలో బాధ్యతగా ఉండాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శీలం నర్సింహారావు ఆశా వర్కర్ తుర్రం వీరమ్మ శీలం శరత్ సోడి వెంకయ్య గుమ్మడి ధర్మయ్య పేరెంట్స్ యువత చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ గంజాయికి బానిస కావొద్దు

**- దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో ఉన్న ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర కొమరం భీమ్ మైదానంలో కొత్తపల్లి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మంగళవారం జరిగింది ఫైనల్ లో ఏపీ గోలగట్ట సారపాక జట్ల మధ్య ఫైనల్లో తలబడ్డాయి గోలగట్ట టీం సారపాక జట్టుపై విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది సారపాక రన్నర్స్ గా నిలిచింది మూడు నాలుగు బహుమతులను నెల్లిపాక జిన్నెలగూడెం గెలుపొందాయి బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం లో దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య పాల్గొని మాట్లాడుతూ యువత క్రీడల్లో పాటు విద్యలో రాణించాలని డ్రగ్స్ గంజాయికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు మద్యం



సేవించి ఎలిమెంట్ లేకుండా వాహనం నడుపుతూ యువత ప్రమాదాలకు గురవుతున్నారని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిఐ తెలిపారుప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ యువత తల్లిదండ్రులకు సేవ చేయాలని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు చెడుకు దూరంగాఉండి మంచిని పెంచాలని కోరారు ఈ



కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోర్స దుర్గమ్మ ఉప సర్పంచ్ రేసు కుమారి నారాయణరావుపేట సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ కొరస రామచంద్రయ్య ఇరప వీర్రాజు ముర్రం వీరభద్రం పూసం ధర్మరాజు ఇరప ముద్దరాజు కల్లూరి కోర్రాజు కనితి ముత్తయ్య రవి పోడియం పెద్దబాబు కోర్స బాలరాజు మడకం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మానసికోల్లాసానికి.. క్రీడలు దోహదపడతాయి

**- క్రికెట్ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత**

**- వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్.జె.సి కృష్ణ**

**ఏన్కూరు,మే 26, ప్రభాతవార్త:**

మానసి కోల్లాసానికి క్రీడలు దోహద పడతాయని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్.జె.సి.కృష్ణ అ న్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వైరా నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు..కీర్తిశేషులు బానోతు మదన్ లాల్ జ్ఞాపకార్థం కోసం క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మే ఐదో వ తేదీ నుం చి..సుమారు 21 రోజులు పాటు నిర్వహించిన ఏన్కూరు.. వైరా.. కారేపల్లి.. కొణిజర్ల.. జూలూరుపాడు.. చంద్రుగొండ.. కామేపల్లి.. కల్లూరు.. సుజాతనగర్.. వైరా.. ఈ 9 మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం సా యంత్రం ముగిశాయి.ఈ ముగింపు కార్యక్రమానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్.జె.సి కృష్ణ ..వై రా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోతు మనిషా లక్ష్మి ్మ హాజరయ్యారు.ప్రథమ బహుమతి ఏన్కూ రు..ద్వితీయ బహుమతి కొనిజర్ల..తృతీయ బహుమతి పూసలపాడు గ్రామాలకు చెందిన క్రికెట్ పోటీలలో గెలు పొందిన విజేతలను అభినందిస్తూ ఆర్.జె.సి..కృష్ణ..బానోతు మనిషా లక్ష్మి ్మ..చేతుల మీదుగా టీములకు షీల్డ్ ను బ హుమతులుగా ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆర్.జె.సి.కృష్ణ మాట్లాడుతూ..ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్స హించాలని ఆయన కోరారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని..క్రీడా స్ఫూర్తి మాత్రమే ప్రధానమని ఆయన తెలి పారు.ఈ ప్రాంతంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆయన



పేర్కొన్నారు.క్రీడారంగం అభి వృద్ధి చెందితే యువతలో క్రమ శిక్షణ ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ముఖ్యంగా గ్రామీ ణ ప్రాంతాల యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉందని ఆయన అన్నారు.యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపా లని ఆయన పిలుపునిచ్చారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని ఆయ న అన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే..ఓడిపోయిన నిరుత్సాహం పడకూడదు..గెలిచాము అని గర్వ పడకూడదని ఆయన పేర్కొన్నారు.స్నేహ పూర్వకంగా క్రీడలు ఆడి..ఓడిపోయిన ఓటమి విజయానికి నాందిగా భా వించాలని ఆయన పేర్కొన్నారు.క్రీడా పోటీల నిర్వహణ వల్ల క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధం పెరగడంతో పా టు ఆటల పట్ల పట్టుదల పెరుగుతుందని ఆయన అన్నారు.ఈ రోజు ఇక్కడ ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ..గెలుపొందిన క్రీడాకారులకు మరియు నిర్వహించిన నిర్వాహకులకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.క్రీడలు కేవలం ఆట మాత్రమే కాదు..అవి యువతలో క్రమశిక్షణను..నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు.గెలుపు ఓటములు అనేవి సహజం. ఓటమి నుంచే పాఠాలు నేర్చుకొని రే పు మరింత గొప్పగా రాణించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకు లు లాకావత్తు గిరిబాబు,వనమా విశ్వేశ్వరరావు,కట్టా కృష్ణార్జునరావు,కిలారి కిరణ్,బాదావత్తు బాలాజీ,కొత్త వెంకటేశ్వరరావు,శ్రీరాంగిరి గ్రామపంచాయతీ, కేసు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ లు జార సాంబయ్య,వెంకన్న,మండ ల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు,మల్లెంపాటి మాధవరావు,అజ్మీర రైలు,యండ్రాతి మోహన్ రావు,చీట్ కో టేశ్వరరావు,మల్లెంపాటి హరిబాబు,కొండ,చీట్ ముత్తయ్య,చిట్టి మోతుల నరసింహారావు,నల్లమల హరీష్,పొన్నం హరికృష్ణ,ముదిగొండ నాగేశ్వరరావు,గణేశుల బాబు,మల్లయ్య,పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళల్లో కూడా అన్లోడింగ్ పనులు కొనసాగించేలా చూడాలి...

**- హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి...**

**- ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**





**లక్ష్మీదేవిపల్లి, మే 26 ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారుచెలక మొక్కజొన్న నిల్వ గోడౌన్‌తో పాటు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. బంగారుచెలక మొక్కజొన్న గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు చేరుతున్న మొక్కజొన్న లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్‌లో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, కొత్తగూడెం, టేకులపల్లి, ఇల్లందు, చర్ల, సమ్మెట, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి మొక్కజొన్న ఇక్కడికి వస్తోందని తెలిపారు. అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు హమాలీలను నియమించాలని సూచించారు. గోడౌన్‌లో మొక్కజొన్న నిల్వల అన్‌లోడింగ్ తీరును, బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పూర్తి నిల్వ సామర్థ్యాన్ని వినియోగించుకునేలా పంటను నిల్వ చేయాలని, ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా మొక్కజొన్న బస్తాలను సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో పేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీలతో మాట్లాడిన కలెక్టర్, ఒక్క లారీ అన్‌లోడింగ్‌కు ఎంత సమయం పడుతోంది, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పూర్తి స్థితిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో ప్రారంభమైన పనులు ఇప్పటివరకు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పనుల ఆలస్యానికి గల కారణాలను వివరంగా నివేదించాలని ఆదేశించారు. పనుల అమలులో జాప్యం చోటుచేసుకున్న కాంట్రాక్టర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల వ్యయంతో మహిళా సాధికారతకు వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు ఎప్పటిలోగా పూర్తి అవుతాయో అధికారులను ఆరాతీశారు. పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సంఖ్యలో కార్మికులను నియమించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవనంలోని ప్రతి బ్లాక్‌ను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ఈ పరిశీలనలో తాసిల్దార్ శిరీష, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండనుంచి జర భద్రం...

**- అధికారులు, సిబ్బంది రక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలి**

**- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం క్రైమ్, మే 26 ప్రభాతవార్త:** జిల్లాలోని రహదారులపై, పెట్రోలింగ్, గస్తీ ఇతర విధులను నిర్వహించు అధికారులు, సిబ్బంది వేసవికాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందడానికి తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... విధులు నిర్వహించు సిబ్బంది సమ్మర్ కిట్లను క్యారీ చేయాలని డిహైడ్రేషన్కు గురికాకుండా తరచుగా మంచినీటిని తీసుకుంటూ ఉండాలని ప్రజా సేవతో పాటు ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్త వహించాలి అని సూచనలు చేశారు. అదేవిధంగా రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకునే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భద్రత ఏర్పాట్లును చూడాలని, పశువుల అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్టుల వద్ద గస్తీ పెంచాలని సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకుని సమగ్ర దర్యాప్తు చేసి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, కరుణాకర్, ప్రతాప్, ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం...

**- స్వయంగా రంగంలోకి దిగిన సర్పంచ్ లావుడ్య పూర్ణ**



**లక్ష్మీదేవిపల్లి, మే 26 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అతి త్వరలో 2 లక్షలకు పైగా కొత్త పెన్షన్ల మంజూరుకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో, నూతన పెన్షన్ల లబ్ధిదారుల సౌకర్యార్థం పెద్దతండా పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య పూర్ణ స్వయంగా పాల్గొని ప్రజలకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందజేసి, యువకులతో కలిసి ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి దరఖాస్తులు నింపించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. కేవలం ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా, స్వయంగా దగ్గరుండి ప్రతి ఒక్కరి వివరాలు పరిశీలిస్తూ, అప్లికేషన్ ప్రక్రియను సులభతరం చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. చిన్న వయసులోనే ప్రజా సమస్యలను అర్థం చేసుకొని, ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్న సర్పంచ్ లావుడ్య పూర్ణ గారి సేవా తత్వాన్ని గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ, సంక్షేమ పథకాల అమలులో ముందుండి పని చేస్తూ నూతన మార్గాన్ని చూపిస్తున్నారని గ్రామస్థులు అభినందనలు తెలిపారు. "ప్రజల సేవే నా ధ్యేయం.. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాను" మంగళవారం మొత్తం 27 అప్లికేషన్లు వచ్చాయని ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్య పూర్ణ తెలిపారు. గ్రామ ప్రజలు సర్పంచ్ సేవలను కొనియాడుతూ, ఇలాగే ప్రజా సంక్షేమం కోసం ముందుండి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఇస్మాయిల్, యువనాయకులు ధరావత్ హనుమాన్, నూనావత్ గణేష్, లావుడ్య శ్రీహరి, భూక్యా జాను, పద్మావత్ విజయ్ కుమార్, చంటి తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కుక్కకాటుతో మహిళ మృతి చెందడం బాధాకరం

**- బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**లక్ష్మీదేవిపల్లి, మే 26 ప్రభాతవార్త:**



కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరమని, బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీ, చాటివారిగూడెం గ్రామపంచాయతీకి చెందిన మారె రాములమ్మ (50) అనే మహిళ కుక్కకాటుతో మృతి చెందగా, మంగళవారం ఆమె భౌతికకాయాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని, కుక్కకాటు వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాములమ్మ మృతి పట్ల తన గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణకు గట్టి చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కాగా నివాళులర్పించిన వారిలో జ్యోతిబసు, పిచ్చయ్య, మిరియాల రాము, లక్ష్మయ్య, జాన్సన్, క్రాంతి, రాజేష్ కళ్యాణ్ జ్ఞానముత్యం తదితరులు ఉన్నారు.

# ఈనెల 28న బక్రీద్..

**- రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి**

**కొత్తగూడెం టౌన్, మే 26 ప్రభాతవార్త:**



గురువారం 28వ తారీఖున బక్రీద్ పండుగని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో జిల్లా ముస్లిం సోదరులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ... ఓల్డ్ డిపో బైతుల్లాహ్ మసీదులో పండుగ నామాజు ఉదయం 6.30 గంటలకని, కొత్తగూడెం ఈద్గాలో ఉదయం 7.30 గంటలకని అదేవిధంగా నియోజకవర్గంలోని మసీదులు, ఈద్ గాహ్ లలో ఉదయం 9 గంటల లోపే బక్రీద్ నమాజు జరుగునని ఎండ తీవ్రతను గమనించి ప్రజలు సకాలంలో నమాజ్ కు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రఘునాథ పాలెం మండలంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

**ఖమ్మం అర్బన్, మే 26(ప్రభాతవార్త):**
ఖమ్మం నియోజకవర్గం ఏకైక మండలం రఘునాథపాలెం లో వైన్స్ షాప్ యజమానులు అధ్యర్యంలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ నాయకులు మంగళవారం మండల పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.రఘునాథపాలెం మండల పరిధిలోని వైన్ షాపులకు సంబంధించి మండల కేంద్రంలో మూడు వైన్ షాపులు ఉన్నాయి షాపు వాళ్లు టూ వీలర్ మీద గ్రామాలలో కూరగాయలను అమ్మినట్టు టూ వీలర్ మీద సంచులు కట్టుకొని గ్రామాలలో విచ్చలవిడిగా తిరుగుతూ కోటర్ల అమ్ముతా ఉన్నారు ప్రభుత్వ సర్కులర్ ప్రకారం కాకుండా నిబంధనని ధిక్కరించి అమ్ముతావున్నారు ఇది గ్రామాల్లో చాలా విచ్చలవిడిగా యువకులు తమ తల్లిదండ్రులతో భయపడి బండి వాళ్ళని ఊరు బయటకు రమ్మని బయట కోటర్లు తీసుకుని నడిరోడ్డు లో కూర్చొని తాగుతూ వచ్చే పోయే టూ వీలర్ వాళ్ళని బెదిరిస్తూ ఉన్నారు రేపు జరగరాని ది జరిగితే మండల కేంద్రంలో ఉన్న మూడు వైన్ షాపులు వారు. బాధ్యత అవుతుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ అన్నారు ఈ విషయంపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓకి వినతి పత్రం ఇవ్వడం అయినది సంబదిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ. చింపినంక కూడా వినకపోతే గ్రామాల్లో వచ్చే టు వీలర్ మీద



అమ్మే కోటర్లను మహిళల తోటి పగలగొట్టిచ్చే కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు కార్యక్రమంలో రాంక్యాతండా గ్రామపంచాయతీ వైస్ సర్పంచ్ ధరావత్ శారద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ధరావత లక్ష్మణ్ గుణగంటి వీరబాబు పుప్పాల రామారావు నాగం సూర్యనారాయణ కె .మోహన్ ధరావత్ శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానాడు ఏర్పాట్లు

**- మహానాడు ఏర్పాట్లు పరిశీలిస్తున్న టిడిపి పార్టీ నాయకులు**

**- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు**



**ఖమ్మం అర్బన్, మే 26(ప్రభాతవార్త):**
మహానాడు 2026 వర్చువల్ (ఎల్ ఈ డి ) మిటింగ్ సందర్భంగా సప్తపది ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. సందర్భంగా కార్యక్రమ వివరాలు వెల్లడిస్తూ తొలుతెలుగుదేశం పార్టీ జిల్లా కార్యలంలో ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ,అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి వర్చువల్(ఎల్ ఈ డి) తో జరుగబోయే ఈ కార్యక్రమానికి సప్తపది ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్ లో దాదాపు 1500 మంది వీక్షి ంచే వీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి నుండి వరుసగా 27,28 తారీకులలో ఘనంగా జరిగే మహానాడు పండుగను కార్యకర్తలు నాయకులు అభిమానులు సభ్యత్యం కార్టుతో పాటుగా అవకాశం వుంటే పసుపు చొక్కా దరించ గాలరని కోరారు . ఈ మహానాడులో ఎండలను గ్రహించి తగు జాగ్రత్తలు తీసుకుంటూ త్రాగునీరు, భోజన ఏర్పాట్లు జరుగుతున్నవి ఈ మహోత్తర కార్యానికి హజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, వడ్డేం విజయ్, వాసిరెడ్డి భాస్కరరావు, గుత్తా సీతయ్య, గుండెపిన్ని నాగేశ్వరరావు, మండేపూడి శ్రీనివాస్, బోయిన వెంకన్న, రాయల కోటేశ్వరరావు, రావుట్ల సత్యనారాయణ, చింతనిప్పు నాగేశ్వరరావు, అశ్వినీ కుమార్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేపు ఎర్రుపాలెం మండలంలో డిప్యూటీ సీఎం మంత్రి సీతక్క పర్యటన

**- మెగావాట్ సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభించనున్న మంత్రులు..**

**- పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు ప్రారంభోత్సవాలు**

**- రాజుల దేవరపాడు గ్రామంలో బస చేయనున్న డిప్యూటీ సీఎం, మంత్రి**

**మధిర మే 26 ప్రభాతవార్త :**
మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మహిళా సంక్షేమం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రెండు రోజులపాటు ఎర్రుపాలెం మండలంలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం 12 గంటలకు మండల పరిధిలోని పెద్దగోపవరం గ్రామానికి చేరుకోనున్న మంత్రులు గ్రామంలో నూతనంగా నిర్మించిన 132/33 కె.వి సబ్స్టేషన్ ను అనంతరం జమలాపురం గ్రామంలో 33 / 11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారు. అక్కడనుండి వెంకటాపురం గ్రామానికి చేరుకుని గ్రామంలో నూతనంగా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన హెచ్పిసిఎల్ పెట్రోల్ బంక్ నిర్మాణానికి భూమి పూజ చేయమన్నారు. అదే గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మాణం చేపట్టిన ఒక మెగావాట్ సోలార్ పవర్ జనరేషన్ ప్లాంటును ప్రారంభిస్తారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేస్తారు, ఈ క్రమంలోనే పసుపు బాయిలర్ ప్లాంట్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు అనంతరం గ్రామంలో మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారు. అక్కడినుండి రాజుల దేవరపాడు గ్రామానికి చేరుకొని గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని వారు ప్రారంభిస్తారు. రాత్రి గ్రామంలోనే మంత్రులు ఇరువురు బస చేయనున్నారు. గురువారం



ఉదయం గోసవీడు గ్రామానికి చేరుకొని గ్రామంలో ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారుల నిర్మాణానికి, గ్రామం నుండి రామకృష్ణాపురం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. రామన్నపాలెం నుండి కట్టలేరు రివర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. అక్కడి నుండి ఇనగాళ్ల గ్రామానికి చేరుకుని గ్రామంలో ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారుల నిర్మాణానికి గ్రామం నుండి సిద్ధినేని గూడెంకు, సైదల్లిపురంకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్లకు భూమి పూజ చేస్తారు. అనంతరం ములుగుమాడు గ్రామానికి చేరుకుని గ్రామంలో నూతనంగా నిర్మించనున్న భక్తాంజనేయ స్వామి ఆలయ పనులకు శాస్త్రుక్తంగా చేపట్టనున్న పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం గ్రామంలో ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారులకు గ్రామం నుండి సైదెల్లిపురం గ్రామానికి నూతనంగా నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు భూమి పూజ చేస్తారు. అనంతరం తక్కెళ్ళపాడు గ్రామానికి చేరుకొని గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద కాలనీలో నిర్మించిన సిసి రోడ్లకు గ్రామం నుండి మధిర ఎరుపాలెం ప్రధాన ఆర్ అండ్ బి రహదారిని అనుసంధానం చేస్తూ నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు భూమి పూజ చేస్తారు. అనంతరం మీనవోలు గ్రామంలో వివాహ వేడుకకు హాజరుకానున్న మంత్రులు అనంతరం నేరుగా తిరిగి హైదరాబాద్ బయలుదేరు వెళ్ళనున్నారు. ఈ మేరకు ప్రజాభవన్ కార్యాలయ ప్రైవేట్ కార్యదర్శి టి భాస్కర్ శర్మ వివరాలు వెల్లడించారు. ఇదిలా ఉండగా నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి సంక్షేమ పథకాల శంకుస్థాపనలు ప్రారంభోత్స వాల కార్యక్రమాలలో భాగంగా మధిరలోని క్యాంపు కార్యాలయం కేంద్రంగా డిప్యూటీ సీఎం పర్యటన కొనసాగడం సాధారణంగా జరిగేది. ఎందుకు భిన్నంగా రెండు రోజులపాటు కొనసాగనున్న ఆయన పర్యటన ప్రత్యేకించి ఎర్రుపాలెం మండలంలోనే ఉండడం రాజుల దేవరపాడు గ్రామంలోనే ఆయన బుధవారం రాత్రి మరో మంత్రి సీతక్క తో కలిసి బస చేయనుండడం గమనార్హం. డిప్యూటీ సీఎం తో పాటు మంత్రి సీతక్క మండలంలో పర్యటించనుండడంతో జిల్లా కలెక్టర్ దివాకర డిఎస్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ విద్యుత్ శాఖ ఇరిగేషన్ రెవిన్యూ మున్సిపల్ తో పాటు పలు శాఖల అధికారులు ఆయన పర్యటనలో భాగంగా మండలంలో ఉండనున్నారు. డిప్యూటీ సీఎం మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి సంక్షేమ పథకాలపై అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.




## వ్యర్థాలను కాల్చితే జరిమానా తప్పదు: ప్రజలకు అధికారుల హెచ్చరిక

**ముదిగొండ ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య రక్షణ లక్ష్యంగా ప్రభుత్వం వ్యర్థాలను బహిరంగంగా కాల్చడంపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.27, తేదీ 10 072017 ప్రకారం, పొలాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను కాల్చడం నిషేధించబడింది. నిబంధనలను ఉల్లంఘించి వ్యర్థాలను కాల్చిన వారికి జరిమానాలు విధించనున్నట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా వ్యర్థాలను కాల్చితే రూ.5,000 జరిమానా, భారీ స్థాయిలో వ్యర్థాలను కాల్చితే రూ.25,000 జరిమానా విధించబడుతుందని పేర్కొన్నారు.వ్యర్థాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా పొలాల్లో పంట అవశేషాలు, చెత్త, ఇతర వ్యర్థాలను తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం అధికమవుతుందని తెలిపారు.అందువల్ల రైతులు, ప్రజలు వ్యర్థాలను కాల్చకుండా శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు విధించబడతాయని అధికారులు స్పష్టం చేశారు.“పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. వ్యర్థాలను కాల్చకుండా స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడుకుందాం“ అని అధికారులు పిలుపునిచ్చారు.

## భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

**మధిర మే 26 ప్రభాతవార్త :** విద్యార్థులు పరీక్షలు పట్ల భయాన్ని వేడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ప్రభాకర్ రెడ్డి సూచించారు. మంగళవారం మధిర హైస్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి రెమెడియల్ సమ్మర్ క్యాంప్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి లో ఫెయిల్ అయ్యామనే భావనను తమ మదిలో నుండి తొలగించుకోవాలని, ప్రభుత్వం పదవ తరగతి ఉత్తీర్ణులు కావడానికి మొదటిసారి అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఏప్రిల్ నెలలో పరీక్షలు రాసినప్పుడు ఏడు సబ్జెక్టులు రాసి ఉంటారు, కానీ ప్రస్తుతం ఒకటి లేదా రెండు సబ్జెక్టులు మాత్రమే రాస్తున్నారు కాబట్టి బాగా ఫోకస్ చేసే అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. గతంలో పరీక్షల్లో ఫెయిల్ అయ్యాను అనేటువంటి బాధ, కష్టాన్ని కసిగా మార్చి ఈ పరీక్షలలో ఉత్తీర్ణుడై తమ తోటి వారితో కలిసి దర్జాగా ఇంటర్మీడియట్ కు వెళ్లే ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండాలని,ఒకటి రెండు సబ్జెక్టులు మాత్రమే రాస్తున్నారు కాబట్టి బాగా ఫోకస్ చేసి అత్యధిక మార్కులు సాధించడం ద్వారా తమ స్థాయిని తమ తోటి విద్యార్థులకు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియాలో పని వేళలు మార్చాలి

**- వెంటనే వేసవి రక్షణ చర్యలు తీసుకోవాలి**

**- ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాం గోపాల్**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 26:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో యాజమాన్యం వెంటనే వేసవి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం పీకేఓసీ 2గని లో మేనేజర్ కు మెమోరాండం అందజేశారు. అనంతరం బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ మాట్లాడుతూ వేసవిలో ఎండల దాటికి కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాలలో వెంటనే వేసవి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా ప్రభుత్వం తీవ్ర ఎండలు కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించి రక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పినా కంపెనీ పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్ర వేసవి దృష్ట్యా పని గంటల సడ లింపుఇవ్వాలని అన్నారు.బ్లాస్టింగ్ ఆపరేషన్ మధ్యాహ్నం 12 గంటల కల్లా పూర్తి చేయాలని మైన్ల వద్ద కాంపౌండర్, ఫస్ట్ ఎయిడ్ నియమించాలని అన్నారు. మంచినీటి సరఫరా, కూల్ వాటర్, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు వర్కింగ్ ప్లేస్ లో కార్మికులకు అందుబాటులో ఉంచాలని, డ్యూటీ సమయంలో ఎండ ప్రభావంతో అలసిపోతున్న కార్మికులకు రెస్ట్ బ్రేక్స్ ఇవ్వాలని, షెడ్లు,రెస్ట్ షెల్టర్లు, ఇతర వేసవి రక్షణ చర్యలు అవసరమైన చోట ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు మేకల ఈశ్వర్ రావు, సురేందర్, సుదీప్త్, జానకి ప్రసాద్, రవి కుమార్, సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, హుస్సేన్, అజీజ్, శోభన్ బాబు పాల్గొన్నారు.




# అశ్వాపురంలో తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని పున ప్రతిష్టింపచేయాలి

**- మణుగూరు మండల ఎమ్మార్పీఎస్, మాల మహానాడు**

**నేతలు కొమ్ము హుస్సేన్, వేర్పుల నరేష్లు డిమాండ్**





**మణుగూరు, ప్రభాతవార్త, మే 26:**
అశ్వాపురంలో ప్రధాన రహదారిపై కూడలి లో ఇటీవల ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం పై మణుగూరు మండలం ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నేతలుకొమ్ము హుస్సేన్, వేర్పుల నరేష్ లు తీవ్రంగా ఖండించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు.అశ్వాపురంలో దళిత సంఘాలకు, విగ్రహ కమిటీ నేతలకు ముందస్తు సమాచారం అందజేయకుండా ఆర్అండ్ బిశాఖ వారు ఈ విధమైన దుశ్చర్యకు పాల్పడడం రాజ్యాంగ ఉల్లంఘన చర్యగా దళిత సంఘాలు భావిస్తున్నాయని తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చిన యధావిధా స్థానములో పున ప్రతిష్టింప చేయాలని అన్నారు. లేనియెడల దళిత సంఘాలతో అశ్వాపురాని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. వెంటనే జిల్లా పాలన యంత్రాంగం జోక్యం చేసుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టింప చేసే బాధ్యత కూల్చిన అధికారుల దేనని వారు తెలిపారు.

# సింగరేణిలో పని వేళలు వెంటనే మార్చాలి

**- మణుగూరు ఏరియా సీఐటీయూ నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 26:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఒకపక్క తీవ్రంగా ఎండలు, మరోపక్క ఊపిరాడనీయని దుమ్ము దూళితో సింగరేణి కార్మికులు నరకయాతన పడుతున్నారని వెంటనే డ్యూటీ సమయాలు మార్చాలని ఏరియా సిఐటియు బ్రాంచి నాయ కులు అన్నారు. మంగళవారం స్థానిక శ్రామిక భవన్ సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పీకే ఓసి 4 లో వారం రోజులుగా వాటర్ స్ప్రేయింగ్ నిలిచి పోయిందని అధికారుల నిర్లక్ష్యంపై కార్మికుల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏరియాలో అటు ప్రకృతి సృష్టిస్తున్న వేడి, ఇటు అధికారుల ఘోర నిర్లక్ష్యం తోడు కావడంతో సింగరేణి కార్మికుల పరిస్థితి నిప్పుల కొలిమిలో నరకయాతనలా మారిందన్నారు.పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఉపరితల గనుల వద్ద ఉష్ణోగ్రతలు ఇప్పటికే 48 నుంచి 50 డిగ్రీ ల వరకు నమోదు అవుతుందని అన్నారు. వారం రోజులుగా కార్మికులు ఇంత నరకయాతన అనుభవిస్తున్నా స్థానిక కార్మిక సంఘాలు నోరుమెదపకపోవడంపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డ్యూటీ సమయాలు మార్చాలని కోరారు. ఈ సమావేశం లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీ ఐ టీ యూ )మణుగూరు ఏరియా బ్రాంచి నాయకులు వల్లూరు వెంకటరత్నం, మాచారపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఉప సర్పంచులు



**పినపాక, ప్రభాతవార్త,మే 26:**
మండల పరిధిలోని ఇప్పలగుంపు గ్రామంలో అగ్ని ప్రమాదంలో గోగ్గల అబ్బయ్య ఇల్లు కాలిపోయింది.విషయం తెలుసుకున్న మండల ఉప సర్పంచులు సంఘం ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ లు బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అధ్యక్షులు దాట్ల రాజేష్,ఉపాధ్యక్షులు అచ్చ నవీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం రోహిణి కార్తె అయినందువల్ల పెద్ద ఎత్తున భారీ ప్రకృతి విపత్తు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఎండ తీవ్రత రోజురోజుకు అధిగమవుతుందని, ప్రజలు ఎవరు అవసరమైతే తప్ప అనవసరంగా బయటకు రావద్దని కోరారు. ఆపదలో ఉన్నవారికి నిరుపేదలకు తమ ఉపసర్పంచుల సంఘం తరఫున ఎప్పుడు సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల కోశాధికారి నిట్ట శిరీష, సహాయ కార్యదర్శి గంగిరెడ్డి సందీప్ రెడ్డి, మాటూరు రవీందర్, గొగ్గల కృష్ణ, రావేళ్ల నర్సమ్మ,నిట్టా వెంకటేశ్వర్లు,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతకు ఉపశమనం

**- కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్**



**అశ్వాపురం, ప్రభాతవార్త మే 26:**
ఎండలు తీవ్రంగా దంచి కొడుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం కింద చెమటోడ్చి పనిచేస్తున్న కూలీల ఆరోగ్యంపై తుర్రం వారి గూడెం సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం తుర్రం వారిగూడెం పరిధిలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి సర్పంచ్ కుంజా జాన్ పనులను పరిశీలించి,కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా,వారి శరీరానికి తక్షణ శక్తినిచ్చేందుకు తన స్వంత ఖర్చులతో కూలీలందరికీ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ఉష్ణోగ్రతలో, ఎర్రటి ఎండల్లో గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఉపాధి కూలీల ఆరోగ్యం మాకు ముఖ్యమని, వారు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకే ఈ చిన్న ప్రయత్నం అని వారన్నారు. కూలీలు పనుల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,నీడపట్టున విశ్రాంతి తీసుకుంటూ తగినన్ని నీళ్లు తాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి హెచ్ సి సిబ్బందికి,స్థానిక ఆశా వర్కర్ల తో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల బీపీ,సుగర్ చెక్ చేసి,వేసవి ఉష్ణ తాపం దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరావత్ హర్ష నాయక్, కార్యదర్శి బానోతు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు అవగాహనా సదస్సు

**అశ్వాపురం ప్రభాతవార్త,మే 26;**



మొండికుంట గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 1 నందు కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు 18 సంవత్సరములు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేసుకోవాలని, తల్లిదండ్రులు కూడా ఇదే నియమాలను పాటించాలని, ప్రస్తుతం ఉన్న సమాజంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు చెప్పిన సూచనలు పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కే ధనలక్ష్మి, టీచర్లు హంస వేణి, సుధ, లత, కిశోర బాలికలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం తొలగింపుపై కొవ్వొత్తుల ర్యాలీ

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 26;**




మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి ఆర్ అండ్ బి శాఖ అధికారులు తొలగించడాన్ని నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుండి గౌతమి నగర్ కాలనీ గేటు వరకు భారీ సంఖ్యలో దళిత సంఘాల నాయకులు, యువకులు,ప్రజలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి తొలగించడం సరైన చర్య కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే విగ్రహాన్ని తిరిగి యథాస్థానంలో ఏర్పాటు చేయాలని, ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీ మొత్తం "జై భీమ్" నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి

**ఖమ్మం క్రైమ్,మే 26,ప్రభాతవార్త:** జిల్లాలో తీవ్ర ఎండల ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో వడదెబ్బకు మరో వ్యక్తి బలయ్యాడు. ఖమ్మం నగరంలోని శాంతినగర్కు చెందిన గొబ్బి జాన్ పీటర్ (62) మంగళవారం వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇటీవలి రోజులుగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆయన అస్వస్థతకు గురికాగా, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తగినంత నీరు, ద్రవ పదార్థాలు తీసుకుంటూ వడదెబ్బ నుంచి రక్షణ పొందాలని అధికారులు సూచించారు.

# ఇల్లెందు వార్త
ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పంట పొలాల్లో మంటలు పెట్టొద్దు



**టేకులపల్లి మే 26 ప్రభాతవార్త:** పంట పొలాల్లో మంటలు పెట్టొద్దు, భూసారాన్ని రక్షించుకుందామని ఇల్లందు సహాయ వ్యవసాయ సంచాలకులు జి.లాల్చంద్ అన్నారు. మంగళవారం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లోని రైతువేదికలో రైతులను ఉద్దేశించి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నలని ఇల్లందు సహాయ వ్యవసాయ సంచాలకులు జి . లాల్ చాంద్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిఎన్ . అన్నపూర్ణ, ఏఈఓ లు శ్రావణి, విశాల రైతులు పాల్గొన్నారు.

## సింగరేణిపై ప్రైవేటీకరణ మేఘాలు కమ్మనివ్వం

– బొగ్గు వైభవాన్ని కాపాడటం మనందరి బాధ్యత: మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్
– పూసపల్లి ఓసీకి బీఆర్ఎస్ హయాంలోనే శ్రీకారం – ప్రారంభం ఎందుకు ఆలస్యం?

**ఇల్లందు, మే 26, ప్రభాతవార్త:** దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరగనివ్వబోమని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ స్పష్టం చేశారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన బొగ్గు వైభవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో టిబిజికేఎస్ గౌరవాధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, టిబిజికేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.



– "సింగరేణి మనుగడ కోసం పూసపల్లి ఓసీ"

సింగరేణికి పుట్టినిల్లైన ఇల్లందు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పూసపల్లి నూతన ఓసీ నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అడుగులు పడ్డాయని హరిప్రియ నాయక్ గుర్తు చేశారు. గతంలో ఓసీ మూతపడితే ఇల్లందు చరిత్రే కనుమరుగైపోతుందనే ఆందోళన వ్యక్తమైన సమయంలో, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించి పూసపల్లి ఓసీ ఏర్పాటు దిశగా భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

– "అన్ని అనుమతులు వచ్చినా ప్రారంభం ఎందుకు కాలేదు"

పబ్లిక్ హియరింగ్, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ సహా అన్ని ప్రక్రియలు పూర్తయినప్పటికీ, పూసపల్లి ఓసీ ప్రారంభం ఇప్పటికీ నత్తనడకన సాగడం ఆశ్చర్యకరమని ప్రశ్నించారు. ఇల్లందు ప్రాంత భవిష్యత్తు, కార్మికుల ఉపాధి కోసం ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని పేర్కొన్నారు.

– "కేసీఆర్ నాయకత్వంలోనే కార్మికులకు భరోసా"

వందల ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను కాపాడటంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక పాత్ర పోషించారని హరిప్రియ నాయక్ అన్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన యువ కార్మికులు రాబోయే రోజుల్లో మరింత చురుకైన పాత్ర పోషించాలని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, టిబిజికేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పత్తి పంట పొడి దుక్కులలో విత్తడం మానుకోవాలి: ఏడిఏ లాల్చంద్

**టేకులపల్లి మే 26 ప్రభాతవార్త:** పత్తి పంట పొడి దుక్కులలో విత్తడం మానుకోవాలి ఇల్లందు ఏడిఏ లాల్చంద్. ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదికలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఏడిఏ లాల్ చంద్ పాల్గొని మాట్లాడుతూ టేకులపల్లి ప్రాంతంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా, ఇప్పటివరకు తగినంత వర్షపాతం ఇంకా నమోదు కాలేదు, ఈ పరిస్థితులలో పొడి దుక్కులలో విత్తనం విత్తడం మానుకోవాలి అలా విత్తనాలు విత్తనం వలన మొలక శాతం రాదు. ఒకవేళ మొలక వచ్చిన మొక్క ఎదుగుదల మందగించి ప్రారంభ దశలోనే మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉంది. దీనివలన విత్తనాలపై పెట్టే ఖర్చు వృధా అయ్యే ప్రమాదం ఉంది. మరల విత్తనాలపై ఖర్చు పెట్టవలసి వస్తుంది. అందువల్ల రైతులు పత్తి విత్తనాలు విత్తే కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసే స్థిరమైన సమృద్ధి వర్షాలు కురిసిన తర్వాత మాత్రమే విత్తనాలు వేయాలని తెలిపారు. కనీసం 60 70ఎం ఎం వర్షపాతం నమోదయ్ భూమిలో తగిన తేమ ఏర్పడిన తర్వాత విత్తడం ఉత్తమం. ప్రస్తుత పరిస్థితులలో తొలకరిగా పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం రాయితీపై పొంది మీ భూములలో ఇప్పుడే సాగు చేసి 40 రోజుల తర్వాత భూమిలో కలియబెట్టినట్లే అయితే సేంద్రియ కర్బనం భూసారం పెరుగుతుంది. రసానిక ఎరువులపై ఖర్చు తగ్గుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో అన్నపూర్ణ, ఏ ఈ ఓ లు శ్రావణి,విశాల, రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన దిండిగాల

**ఇల్లందు అర్బన్, మే 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీని పటిష్టం చేసేందుకు త్వరలో నిర్వహించనున్న డిజిటల్ సభ్యత్వంలో చురుకుగా పాల్గొనాలని, యువకులు పార్టీ కార్యక్రమాలలో అధిక శాతం పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించినట్లు దిండిగాల తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు



అన్ని వర్గాల ప్రజల సహకారంతో ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవాలని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం వరి, మొక్కజొన్న వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకంలో ప్రభుత్వ అసమర్థ విధానాల వలన పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించి రైతులకు అండగా నిలవాలని సూచించడం దిండిగాల పేర్కొన్నారు.

## తీవ్ర అస్వస్థతకు గురైయిన తెలుగుదేశం మండల నాయకుడు మరీదు బరకయ్య

**బోనకల్, ప్రభాతవార్త:** మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా వివిధపనుల గురించి అధికారుల చుట్టూ తిరుగుతున్న బరకయ్య వడదెబ్బ తిన్నాడు. వాంతులు, విరేచనాలతో రెండు రోజులపాటు మధిరలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకొన్న ఆయన మంగళవారం ఇంటికి చేరుకొన్నాడు. వడదెబ్బ కారణంగా నీరసించి పోయిన బరకయ్య కనీసం మంచం మీదనుండి లేవలేని స్తితిలోకి వెళ్ళాడు. దీంతో స్థానిక ప్రభుత్వాసుపత్రి సిబ్బంది బరకయ్యకు సెలైన్ పెట్టి మందులు అందజేశారు. బరకయ్యను కాంగ్రెస్ మండల నాయకుడు పారా వెంకటమోహన్రావు, గ్రామశాఖ అధ్యక్షుడు బుంగ రాములు, బీసీసెల్ అధ్యక్షుడు కందుల పాపారావు తదితరులు ఇంటికి వెళ్ళి పరామర్శించారు.



## రెండు రాష్ట్రాల డాన్స్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**ఇల్లందు అర్బన్, మే 26, ప్రభాతవార్త:** ఇల్లందుకు చెందిన వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నిర్వహించనున్న డాన్స్ పోటీల బ్రోచర్‌ను మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి డాన్స్ కాంపిటీషన్ లో భాగంగా తెలుగు ఫిలిం కొరియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత, తెలంగాణ డాన్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభకు ఇలాంటి వేదికలు ఎంతో అవసరమన్నారు. యువ కళాకారులకు అవకాశాలు కల్పిస్తున్న వెంకట్ డాన్స్ అకాడమీని అభినందించారు.




అనంతరం అకాడమీ నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ప్రతిభావంతులైన డాన్సర్లను ప్రోత్సహించే లక్ష్యంతో పోటీలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ మాస్టర్, కడారి వెంకటేష్, శేఖర్, సాయి, అరుణ్, రమేష్, డాన్స్ మాస్టర్లు, కళాకారులు పాల్గొన్నారు.

## ఫోన్ కాల్‌కు స్పందించిన సాజన్ ట్రస్ట్ టీం సభ్యులు

**ఇల్లెందు అర్బన్, మే 26, ప్రభాతవార్త :** ఇల్లెందులో ఎండ తీవ్రత తారాస్థాయికి చేరింది. ఈ భగభగ మండే ఎండ సీఎస్పీ బస్తీకి చెందిన రాజ్ కుమార్ అనే యువకుడి నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ఆసుపత్రిలో అత్యవసర వైద్యం అందుతుండగానే అతను తుదిశ్వాసవిడిచాడు.మంగళ వారం మధ్యాహ్నం ఇల్లెందు బస్టాండ్ ప్రాంతంలో సీఎస్పీ బస్తీ వాస్తవ్యుడు, రాజయ్య కుమారుడు రాజ్ కుమార్ వడదెబ్బకు స్పృహ కోల్పోయి బస్టాండ్ లోపల కుప్పకూలిపోయాడు.వెంటనే అక్కడే విధుల్లో ఉన్న బస్టాండ్ కానిస్టేబుల్, బస్టాండ్ సిబ్బంది గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.కానీదురదృష్టవశాత్తు ఆ సమయంలో 108 వాహనాలు అందుబాటులో లేకపోవడంతో వెంటనే సామాజిక కార్యకర్త, సాజన్ దివ్యాంగులు వృద్ధుల మానవ సేవ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ కి ఫోన్ చేశారు.ఒక్కో ఫోన్ కాల్‌కు స్పందించిన ట్రస్ట్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్, టీం సభ్యులు బొర్రా అన్వేష్ హుటాహుటిన తమ ఆటోతో బస్టాండ్‌కు చేరుకున్నారు అక్కడే ఉన్న తోటి ఆటో డ్రైవర్ మిత్రులు కూడా మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం చేశారు. అందరూ కలిసి స్పృహ కోల్పోయిన రాజ్ కుమార్‌ను ముజాహిద్ ఆటోలో ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు.ఆసుపత్రిలో వైద్యులు వెంటనే అత్యవసర వైద్యం ప్రారంభించారు. అయితే వైద్యం అందుతున్న సమయంలోనే రాజ్ కుమార్ పరిస్థితి విషమించి మరణించాడని వైద్యులు ధృవీకరించారు. వడ దెబ్బ వల్ల తీవ్ర డీహైడ్రేషన్‌కు గురైప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. నాలుగు చేతులు కలిశాయి బస్టాండ్ కానిస్టేబుల్ డ్యూటీ అనుకోకుండా వెంటనే స్పందించి, 108కు, ట్రస్టుకు సమాచారం ఇచ్చారుఆటో డ్రైవర్ మిత్రులుమనోడు అని సాటి మనిషి కోసం సొంత పని వదిలేసి ఆసుపత్రికి తరలించడంలో సహాయపడ్డారు. సాజన్ ట్రస్ట్ టీం ఒక్క ఫోన్ కాల్‌కు స్పందించి, అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ సభ్యులు బొర్రా అన్వేష్ తమ ఆటోలోనే



ఘటనా స్థలానికి చేరుకుని ఆసుపత్రికి తరలించడంలో ముందున్నారు ఒక్క ఫోన్ కాల్ వచ్చింది. మా బస్తీ బిడ్డ రాజ్ కుమార్ అని తెలిసింది. నేను, అన్వేష్ ఇద్దరం నా ఆటోలోనేఆసుపత్రికి తీసుకెళ్లాం వైద్యులు అత్యవసరవైద్యంచేస్తుండగానే అతను మన మధ్య లేకుండా పోయాడు. కాపాడలేకపోయాం అనే బాధ ఉంది. అయినా కష్టం అని ఫోన్ చేస్తే చాలు, సాజన్ ట్రస్ట్ టీం మానవత్వంతోస్పందిస్తుంది అని ముజాహిద్ తెలిపారు.ఒక ప్రాణం పోయినా, ఫోన్ కాల్‌కు స్పందించి సొంత ఆటోలో ఆసుపత్రికి తీసుకెళ్లే మానవత్వం ఇంకా బ్రతికే ఉందని ఈ ఘటన చాటింది. స్పందించిన కానిస్టేబుల్‌కు, సహకరించిన ఆటోమిత్రులకు, సత్వరం స్పందించిన సాజన్ ట్రస్ట్ టీంకు ఇల్లెందు ప్రజలు అభినందించారు.

# ప్రజా సమస్యల సమగ్ర పరిష్కారం కోసమే రచ్చబండ

**అశ్వారావుపేట రూరల్, మే 26 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల సమగ్ర పరిష్కారం కోసమే రచ్చబండ కార్యక్రమం అని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముద్దులమడ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా మాట్లాడి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, భూముల సమస్యలు, విద్యుత్, తాగునీరు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యలు వినడమే కాకుండా అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్ల పాత్ర ఎంతో గొప్పదని వివరించారు. ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. చెట్లు మన ఆరోగ్యానికి, వర్షాలకు, భవిష్యత్ తరాలకు జీవనాధారమని తెలిపారు. పిల్లల చదువులపై ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే, గ్రామీణ ప్రాంత పిల్లలు కూడా ఉన్నత స్థాయికి చేరేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని, విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని అన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో డ్రాపఔట్స్ తగ్గించేందుకుఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పంటల సాగులో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ముఖ్యంగా జామాయిల్, పత్తి పంటల సాగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మార్కెట్ పరిస్థితులు, పెట్టుబడి భారాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పంటలు సాగు చేయవద్దని సూచించారు. దురదపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 76లో ఉన్న సుమారు 17 ఎకరాలఫారెస్ట్, రెవెన్యూ భూముల అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై గిరిజన కుటుంబాలకు హక్కులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రకటించారు. గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల అంశంపై కూడా అధికారుల నుంచి స్పష్టత వచ్చింది. రెండో విడతలో గ్రామానికి 15 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఐటిడిఏ అధికారులు వెల్లడించారు.

అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లు అందేలా పారదర్శకంగా ఎంపికలు చేపడతామనితెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయడానికి మరో నెల రోజుల్లో దురదపాడు గ్రామంలో ప్రత్యేకంగా మరోసారి రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ బి రాహుల్, ఎంపీడీవో, ఎంపీవో, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీరాజ్ అధికారులు, ట్రాన్స్కో అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దీపికలకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా సంఘీభావం

**అశ్వారావుపేట అర్బన్, మే 26 ప్రభాతవార్త:**



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న గ్రామ దీపికల దీక్షా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. గ్రామ దీపికలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్న మెచ్చా మాట్లాడుతూ మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రామ దీపికలు న్యాయం కోసం దీక్షలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం ఏసీ గదుల్లో సేదతీరుతున్నారని మండిపడ్డారు. పాలకులకు మహిళల కష్టం, ఆవేదన కనబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు కన్నీరు పెట్టుకున్న రాజ్యం ఎప్పుడూ బాగుపడిన దాఖలాలు లేవని గ్రామ దీపికలపై ప్రభుత్వం చిన్నచూపు మానుకోవాలి అని హెచ్చరించారు. గత బీఆరఎస్ ప్రభుత్వ హయాంలోనే వీఓఏలకు న్యాయం జరిగిందని, అప్పట్లో రూ.3 వేలుగా ఉన్న గౌరవ వేతనాన్ని మాజీ సీఎం కేసీఆర్ రూ.5 వేలుకు పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ దీపికలందరికీ వెంటనే రూ.20 వేల వేతనం అమలు చేయాలని, వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగ శేష పద్మ చంద్ర మోహన్, జూపల్లి రమణరావు, సున్నం నాగమణి, ప్రకాశ్ రావు, భూక్యా ఉదయ జ్యోతి ప్రసాద్, జజ్జూరపు శ్రీరామ్ మూర్తి, సత్యవరపు సంపూర్ణ, నారం రాజ్ శేఖర్, జ్యోత్స్న, గోవింద్, జీవన్ రావు, తగరం జగన్నాథం, వేలేటి పార్వతి,అమీర్, రఫీ, చిప్పనపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

**దమ్మపేట, మే 26 ప్రభాతవార్త:**

పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించి కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. సి ఐ టి యు మండల కమిటీ సమావేశం విజయలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ 2021 లో కనీస వేతనాలు సలహా మండలి పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించే జీవోలు విడుదల చేయాలని కోరారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, 1948 కనీస వేతనాలు చట్టం, సుప్రీం కోర్టు తీర్పులకు అనుగుణంగాశాస్త్రీయంగా వేతనాలు లెక్కిస్తే రూ.32వేల రూపాయలకు పెరగాల్సి ఉండగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నామ మాత్రంగా పెంచిందని అన్నారు. తాజగా కర్ణాటక ప్రభుత్వం కార్మికులకు అరవై శాతం వేతనాలు పెంచిందని, పెరిగిన కర్ణాటక ప్రభుత్వం వేతనాలను పరిగణలోకి తీసుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంప్రకటించిన కనీస వేతనాలను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ,ఈశ్వరమ్మ, నాగు, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

**దమ్మపేట రూరల్ మే 26 ప్రభాతవార్త :**

పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నియోజకవర్గ బిజెపి నాయకులు తంబళ్ల రవి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని మజ్జిగ తాగడం వలన ప్రజలకు వేడి నుంచి కొంత ఉపశమనం కలుగు తుందన్నారు. సుమారు 400 ల మందికి మజ్జిగ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ,గూడా ముత్యాల రావు,దొడ్డ సతీష్,కారం రత్న కుమారి,ఆళ్ల సుజాత,ఇందు,తదితరులు పాల్గొన్నారు.

## విఓఎల డిమాండ్‌లను పరిష్కరించాలి: మెచ్చా

**దమ్మపేట, మే 26 ప్రభాతవార్త:**

విఓఎల డిమాండ్‌లను పరిష్కరించాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. విఓఎ లు వారి సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మెను సందర్శించిన మెచ్చా విఓఎలకు మద్దతు తెలిపి మజ్జిగ ప్యాకెట్లు, నిమ్మ సోడాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని గాలికి వదిలేశారాని మండిపడ్డారు. ఈ రెండేండ్లలో విపరీతమైన పని చేయించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వారిని చిన్న చూపు చూడడం సరికాదని, వెంటనే వి ఓ ఎ ల డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున వారితో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొడ్డ రమేష్, దారా యుగంధర్, పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగిలి వృద్ధురాలు మృతి

**దమ్మపేట రూరల్ మే 26 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని మందలపల్లి గ్రామానికి చెందిన లోచర్ల పాపమ్మ (66) వడదెబ్బ తగిలి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై రాజేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం రజక వృత్తి కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మందలపల్లి గ్రామానికి చెందిన లోచర్ల పాపమ్మ రోజువారి మాదిరిగానే 11:30 గంటల సమయంలో బట్టలు ఉతకడానికి వెళ్లి ఉతికిన తర్వాత ఆయాసంగా ఉందని కుర్చీలో కూర్చుంది. కుటుంబ సభ్యులు గమనించి చూసేసరికి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడు లోచర్ల రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## వడదెబ్బకు గుర్రై వ్యక్తి మరణం

**అశ్వారావుపేట రూరల్, మే 26 ప్రభాతవార్త:**



భానుడి భగభగలకు అశ్వారావుపేట మండలంలో ఒకరు బలియ్యారు. మండల పరిధిలోనివినాయకపురం గ్రామానికి చెందిన డాబా దుర్గయ్య (70) అనే వృద్ధుడు వడదెబ్బ తగిలి మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్నిరోజులుగా ప్రాంతంలో ఎండ తీవ్రత విపరీతంగా పెరిగింది. ఈ క్రమంలోనే మంగళవారం తీవ్రమైన ఎండ ప్రభావానికి గురైన దుర్గయ్య ఒక్కసారిగా అస్వస్థతకు లోనయ్యారు. కుటుంబ సభ్యులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ, పరిస్థితి విషమించి ఆయన మరణించారు.

## పంట వ్యర్థాలను భూమిలో కలియదున్నండి:ఏఓ

**దమ్మపేట, మే 26 ప్రభాతవార్త:**

పంట వ్యర్థాలను భూమిలో కలియదున్నాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండలంలో 9 వేల ఎకరాల్లో వరి సాగు, మొక్కజొన్న పంట సుమారు 5 వేల ఎకరాల్లో సాగు చేయగా ప్రస్తుతం వరి, మొక్కజొన్న పంట హార్వెస్టింగ్ పూర్తి కావచ్చిందని, పంట తీసుకున్న తర్వాత పంట అవశేషాలు అనగా వరి పంటలో వరి కయ్యలు, అదేవిధంగా మొక్కజొన్న పంటలో మొక్కజొన్న దంటు ఆకు అలాగే పొలాల్లో వదిలేస్తా మనీ దీనివల్ల ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉండటం వలన, విద్యుత్తు తీగల రాపిడి వలన గాని, మరే విధంగానైనా నిప్పురవ్వలు తగిలితే పంట పొలాల్లో ఉన్నటువంటి వ్యర్థాలు పూర్తిగా తగలబడటం జరుగుతుందనీ, దీనివల్ల మనం భూసారాన్ని కోల్పోవడమే కాక పర్యావరణ కాలుష్యానికి కూడా కారకులమవుతామని అన్నారు. కాబట్టి రైతులు తప్పనిసరిగా పంట పూర్తి అవ్వగానే వ్యర్థాలను భూమిలో రోటవేటర్ తో భూమిలో కలియదున్నాలని తద్వారా భూ సారం కూడా పెరుగుతుందని తెలిపారు.

## 7వ వార్డులో పర్యటించిన పాలకవర్గం



**దమ్మపేట, మే 26 ప్రభాతవార్త:**

దమ్మపేట పంచాయతీ 7వ వార్డు అర్బన్ కాలనీలో పలు సమస్యల పరిష్కారానికిసర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం కార్యదర్శి బండి అనంత కుమార్, వార్డు సభ్యులు రూపా రాంబాబు తో కలిసి సమస్యాత్మక ప్రదేశాలను పరిశీలించారు. ఈక్రమంలో డ్రైనేజ్, సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు అడ్డుగా ఉన్న ప్రదేశాలను, రోడ్డు పై ఆక్రమణలను తొలగించాలని, కాలనీ వాసులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించడంతో పాటు చెత్త ఉన్న ప్రదేశాలను సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రొయ్యల కుమార్, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, వనమాల శ్రీనివాసరావు, భీమా మహేష్,సురేష్,సాయి,గోపి పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**దమ్మపేట రూరల్ మే 26 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లచ్చపురం గ్రామానికి చెందిన తోట రాము పేరు తెలియని పురుగుమందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై రాజేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం మద్యానికి బానిసై న రాము తండ్రి మందలించాడని మనస్థాపంతో పేరు తెలియని పురుగుల మందు తాగాడు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయమై తోట లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# దాసాంజనేయ స్వామి దేవాలయంలో అష్టోత్తర పూజలు

## పలరస పంచామృతాభిషేకం

వైరా టౌన్ మే 26 (ప్రభాత వార్త)

వైరా లోని అలు గుల వద్ద ఉన్న దక్షి ణముఖ దాసాంజనేయ స్వామి దేవాలయం నందు మంగళవారం స్వామివారికి పలరస పంచామృతాభిషేకాలు మరియు అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు ఆంజనేయస్వామి ఆలయాల్లో వారి వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.వైరా న్యూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల నందు ఎ.ఓ. గా పని చేయు సామినేని నరసింహారావు స్వాతి దంపతుల కుమారులు గోషిక్ షణ్ముఖ్,గోసర్య షణ్ముఖ్ ల జన్మదినం సందర్భంగా మంగళవారం దక్షి ణ ముఖ దాసాంజనేయ స్వామి దేవాలయం నందు పూజా కార్యక్రమాల నిర్వహించారు.అనంతరం



ఆలయ అర్చకులు తాటికొండాల ఆదిత్య అనంతరామ శర్మ సామినేని నరసింహారావు దంపతులను స్వామివారి శేష వస్త్రం తో సత్కరించి వారికి తీర్థప్రసాదాలు అందజేసి చిరంజీవులు గోషిక్ షణ్ముఖ, అంఢ్ గోసర్య షణ్ముఖ్ లకు జన్మదినోత్సవ ఆశీర్వచనం అందచేసారు.అదేవిధంగా ఆలయానికి వచ్చిన భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు సామినేని నరసింహారావు కుమారులకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైరా మున్సిపల్ 5వ వార్డ్ కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి కృష్ణార్జునరావు దంపతులు, ఆలయ అభివృద్ధి కొరకు ఎనిమిది వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగేంద్రమ్మ 3000 రూపాయలు విలువగల 11 కుర్చీలను ఆలయానికి అందజేశారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దక్షి ణముఖ దాసాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ చావా శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకటయ్య,చెరుకూరి శ్రీనివాసరావు,నాళ్ల నాగేశ్వరావు,మల్లీశ్వరి దంపతులు, కొదుమూరు విజయ్ కుమార్, ఏదునూరి సైదులు, కృష్ణవేణి పదిమల పుష్పలత, తాటిపల్లి శ్రీనివాసరావు, ఊరుకొండ శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.




# బానోతు మదన్లాల్ రాజకీయ వారసురాలుగా బానోతు మనీషా లక్ష్మి

ఏన్కూరు, మే 26 ప్రభాతవార్త :



తన తండ్రి వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు.. కీర్తిశేషులు బానోతు మదన్ లాల్ రాజకీయ వారసురాలుగా వైరా నియోజక వర్గంలో అడుగు పెట్టిన బానోతు మని షా లక్షి మ్మ ప్రస్తుతం ప్రజా క్షేత్రంలో ముందుకు దూసుకుపోతున్నారు.క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసు కుం టూ నియోజకవర్గ రాజకీయాలలో తనదైన ముద్ర వేస్తూ ప్రభంజనం సృష్టిస్తున్నారు.ఈ సందర్భంగా మనీషా లక్షి మ్మ మాట్లాడుతూ..వైరా నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నిరంతరం ప్రజ ల సేవ చేయడమే నా ఏకైక లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.తన తండ్రి ఆశయాలు..ఆయన నేర్పిన సేవ నిరతని గుండెల్లో నింపుకొని..ఆయన అడుగుజాడల్లోనే నడుస్తానని ఆమె అన్నారు.వైరా నియోజకవర్గ అభివృద్ధికి..పేద ప్ర జల సంక్షేమానికి..అంకితభావంతో పని చేస్తానని ఆమె అన్నారు.బానోతు మదన్లాల్ మా నాన్న ప్రజలకు చేసిన సే వలే నాకు మార్గదర్శకమని ఆమె అన్నారు. వైరా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఆమె తెలిపారు.వైరా నియోజకవర్గ ప్రజల ముఖాలలో ఆనందం చూడడమే నా ధ్యేయమని ఆమె అన్నారు.అదేవిధంగా రాజకీయాలలో యువత పాత్ర ఎంతో కీలకమని..ముఖ్యం గా మహిళలు నాయకత్వ స్థానాలలోకి వచ్చి సమాజ మార్పుకు శ్రీకారం చుట్టాలని ఆమె పిలుపునిచ్చారు.మా నా న్న సంపాదించిన మంచి పేరును నిలబెడుతూ..ప్రజాసేవలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన కర్త వ్యం అని ఆమె పేర్కొన్నారు.

# వి ఈవో కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలి

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## యామాల గోపాలరావు సిపిఐ మండల కార్యదర్శి

వైరా టౌన్ మే 26 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేలాదిమంది కార్మికులు కనీస వేతనం అందక అనేక ఇబ్బందులు కు గురి అవుతున్నారు. వారి కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచి ప్రభుత్వం వెంటనే వివో ల కార్మికులను ఆదుకోవాలని సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు డిమాండ్ చేసినారు. వైరాలో గత ఐదు రోజుల నుండి వివో లు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం వారి సమస్యల పరిష్కరించడంలో చిత్తశుద్ధి చూపించటం లేదని తీవ్రమైన ఎండలలో 50 డిగ్రీలు చూపిస్తున్న వారు టెంట్ల వద్ద నుండి లేవకుండా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే ఉన్నారని వారు అన్నారు.ఎన్నికల హామీలలో ప్రభుత్వం సంఘటిత అసంఘటి వీఇవో గ్రామపంచాయతీ వర్కర్లను రెగ్యులర్ చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెత్తి వారి వైపు చూడకుండా ఉండటం సరైనది కాదని అన్నారు.వివిఓ. లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారి డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మూటకొండ ఏఐటిసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, కొండా రామకృష్ణ తదితరులు పాల్గొని దీక్షలకు సంఘీభావం తెలిపినారు.

# పిడుగు పడి యువకుడు మృతి

రేగొండ మే 26 ప్రభాతవార్త :

పిడుగు పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాల గ్రామంలో జరిగింది. స్థానికుల కథల మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తిప్పారపు నాగరాజు (32) మంగళవారం సాయంత్రం గాలి దుమారం వస్తుండడంతో వ్యవసాయ బావి వద్ద కట్టేసిన ఎడ్లను తీసుకురావడానికి వెళ్తున్న క్రమంలో గ్రామ శివారులో పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ దాసరి సుధాకర్ చేరుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మృతుడి భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు. కాగా వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే నిరుపేద అయిన నాగరాజు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

# నిరక్ష్యానికి మారుపేరుగా విద్యుత్ అధికారులు

వైరా టౌన్ మే 26 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీలో విద్యుత్ అధికారుల నిరక్ష ్యం ప్రజలందరూ ముక్కుపై వేలు వేసుకునే లాగా చేస్తున్నారు, కరెంట్ పోల్ నుండి హై టెన్షన్ వైర్ కి కలెక్షన్ ఇచ్చి నడి ఇంటిపై నుండి వేరొక ఇంటికి హై వోల్టేజ్ విద్యుత్ ఉపయోగించుకుంటున్నారు, ఇప్పటికే రెండుసార్లు విద్యుత్ తీగలు అరిగి మంటలు వచ్చాయి, స్థానికులు భయాందోళనకు గురై, ఇదే సమాచారాన్ని విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు, ఆ తెగిన వైర్లను మళ్లీ జాయిన్ చేసి చేతులు దులుపుకున్నారు, అసలే వేసవికాలం ఇంట్లో ఉడకను తట్టుకోలేక డాబా పడుకునే రోజులు, వేసవి సెలవుల కారణంగా పిల్లలు ఆడుకుంటూ ఉండే రోజులు, తల్లాడ మండలంలోని కార్తిక ఈ విధంగానే నిరక్ష ్యం వహించిన విద్యుత్ తీగల వల్ల ప్రమాదానికి గురై మరణించిన సంఘటన ప్రజల ఇంకా మరవనే లేదు, కానీ విద్యుత్ అధికారులు మాత్రం కళ్ళు తెరవడం లేదు, ఇది అధికారుల నిరక్ష ్యమా,వర్యలు తీసుకోవడానికి భయమా.లేదా ఏమైనా ముడుపులు అందుతున్నాయా? అని ఆశ్చర్యానికి గురవుతున్నారు.చదువుకున్న మంచి స్థానంలో ఉన్న విద్యుత్ అధికారులు భవన నిర్మాణ యజమానులకు ప్రమాదాల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందా? లేదా?, ప్రమాదం జరిగాక భవన నిర్మాణ యజమానుల మీదకి నెట్టేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారా?ప్రజలకు ఎన్నడూ అంతుచిక్కని విషయం.

# రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లపై తక్షణమే చర్య తీసుకోవాలి

## రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

గణపురం, మే 26,ప్రభాతవార్త,

గణపురం రైతులు ఆరు కాలం కష్టపడి పంట పండించి అమ్మడానికి పోతే మిల్లర్లు ఐదు నుండి ఏడు కిలోల కోత అని చెప్పి అన్లోడ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నా రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొబ్బాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి కన్నూరి కుమారస్వామి, ఒక పకటనలో డిమాండ్ చేశారు, రైతుల ధాన్యాన్ని ఎలాంటి కోత విధించకుండా మిల్లర్లు వడ్లు దింపుకోవాలని డిమాండ్ చేశారు, రైతుల ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే. గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మిల్లులు పరిశీలించి మిల్లర్లకు చెప్పిన వారి మాటలను బేఖాతరు చేస్తూ తాలు పేరుతో ఐదు కిలోల కోత విధిస్తేనే దింపుకుంటాము లేని ఎడల మీ వడ్లు మీరు తీసుకపొమ్మని రైతులను రైతులను ఎండలో నిలబెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, మిల్లర్లు సిండికేట్ గా మారి ఎక్కడికిపోయినా ఇదే విధంగా రైస్ మిల్లర్లు మాట్లాడుతుండటంతో ఏ దిక్కులేని స్థితిలో రైతులు ఎంతో కోతపెట్టుకొని దింపుకోండి అని బ్రతిమిలాడి పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు.

# పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ కామేపల్లిలో వివోఏలు ప్రదర్శన

## స్త్రీ శక్తి భవనం ఎదుట దీక్ష

కామేపల్లి, మే 26 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లి లో వివోఏలు మంగళవారం ప్రభుత్వం పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలని కోరుతూ ప్రదర్శన నిర్వహిం చారు.ఐకెపి వివోఏ ల జేఏసీ సెర్ప్ పిలుపు మేరకు నిరవధిక దీక్షల్లో భాగంగా మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రదర్శన నిర్వహించారు.స్థానిక స్త్రీ శక్తి భవనం ఎదుట దీక్ష నిర్వహించారు.కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, సామాజిక ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, ట్యాబ్, నెట్ సదుపాయం కల్పించాలని, జీవో నెంబర్ 58 ను సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాదావత్ శ్రీను, వివోఏ ల సంఘం మండల అధ్యక్షురాలు వెంపటి సుజాత, మండల కార్యదర్శి గోపి, కోశాధికారి పగడాల వీరారెడ్డి, గడ్డం పద్మ తదితరులు పాల్గొన్నారు.



## పంట వ్యర్థాలను దహనం చేయొద్దు...

**- రైతులకు సూచించిన ఏవో శ్రీనివాసరావు..**

**సత్తుపల్లి మే 26 ప్రభాతవార్త :**

గ్రామాల్లో రైతులు పండించిన పంట వ్యర్థాలను కాల్చడం వలన భూసారం, పర్యావరణం ,ప్రజారోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుందని సత్తుపల్లి వ్యవసాయ శాఖ అధికారి వై శ్రీనివాసరావు రైతులకు సూచిస్తున్నారు. ఈ పంట వ్యర్థాల దహనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని రైతులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాల్చకుండా కలయ దున్నే పద్ధతులను రైతులు అనుసరించాలనిశ్రీనివాసరావు సూచిస్తున్నారు. పంట అవశేషాలను తగలబెట్టడం వలన తీవ్రమైన వాతావరణ కాలుష్యం జరుగుతుందని కార్బన్డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ,సల్ఫర్ డయాక్సైడ్ ,లాంటి విడుదల వాయు కాలుష్యంతో పాటు మానవుని ఊపిరితిత్తుల కు



సమస్యలుకలిగించడంతోపాటు క్యాన్సర్ కారకాలు విడుదల అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. వరి కొయ్యలను కాల్చకుండా వాతావరణంతో పాటు మన ఆరోగ్యాన్నిభూసారాన్నిపరిరక్షి ంచుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు రైతులకు సూచిస్తున్నారు.

## సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలి: ఏఐటియుసి..

**- వచ్చే నెల 5, 6 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...**

**సత్తుపల్లి మే 26 ప్రభాతవార్త:**

వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అల్పాహారం పథకాన్ని హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్కు అప్పగించాలని నిర్ణయాన్ని తక్షణమే విరమించుకొని, సెంట్రల్ లైసెడ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలో జరిగిన సంఘం నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొన్నారు. గత నాలుగు రోజుల క్రితమే ఖమ్మం జిల్లా మధిర నియోజవర్గ కేంద్రంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు భట్టి విక్ర మార్క హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కి స్థలం అప్పజెప్పే ప్రక్రియలో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మధిర కేంద్రం నుంచే జిల్లా నలుమూలలకు అల్పాహారం భోజనం అందిస్తామని చెప్పటం కరెక్ట్ కాదని,గత25సంవత్సరాలుగా వివిధ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు ఎప్పటికప్పుడు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారని, అదే విధంగా వంట కార్మికులకే అల్పాహార పథకాన్ని వారి




ద్వారానే అమలు చేస్తే తప్ప పోషకాలతో కూడిన అల్పాహారం అందిద్దా మనీ తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి కార్మికుల ద్వారానే మధ్యాహ్నం భోజనం అల్పాహారం పథకాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం అల్పాహారం నిధులు ఇవ్వకుండా వెళ్లిపోయిందని తక్షణమే పెండింగ్ నిధులను విడుదల చేసికార్మికులనుఆదుకోవాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సత్తుపల్లి మండల కార్యదర్శి తెలకారపు రామారావు తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ రహీమ్ మున్నీసా. జిల్లా సమితి సభ్యులు మహాదేవ లక్ష్మి మ్మ. పూచి సీత. జక్కంపూడి వెంకటలక్ష్మి మ్మ. పారేపల్లి సత్యవతి. కారం నాగలక్ష్మి మ్మ. చామకూర సత్యవతి. శ్రీలక్ష్మి మ్మ. రాజ్యలక్ష్మి మ్మ. జరీనా. మంగమ్మ. సీతమ్మ. కృష్ణవేణి. సక్కుబాయి. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**- సిఐటియు డిమాండ్**

**పెనుబల్లి, మే 26, ప్రభాతవార్త:**

గ్రామ దీపికల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విఠల్ రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెనుబల్లి తహాశీల్దార్ కార్యాలయం దగ్గర రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న గ్రామ దీపికల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు వారు మద్దతు తెలియజేసి వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సేవలందిస్తున్న గ్రామ దీపికల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ గ్రామ దీపికలకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిరక్ష ్యంల్ల వహిస్తోందని విమర్శించారు. గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారం అందించడం, సర్వేలు నిర్వహించడం, వివిధ



శాఖల పనుల్లో సహకరించడం వంటి కీలక బాధ్యతలు గ్రామ దీపికలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అయితే వారికి కనీస వేతనం కూడా అందకపోవడం బాధాకరమన్నారు. గ్రామ దీపికలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, పని ఒత్తిడిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చీపు వెంకటేశ్వరరావు, కర్నాటి జ్యోతి, గుడిపూడి వెంకటేశ్వరరావు, బుర్ర లీలావతి, మరియమ్మ, చీకటి నాగలక్ష్మి మ్మ, కోట అరుణ, బీరెల్లి నిర్మల, జ్యోతి, ప్రియాంక పాల్గొన్నారు.

## నూతన దేవాలయం దీవెనలకు నిలయం

**కల్లూరు, మే 26, ప్రభాతవార్త:**

నూతన దేవాలయాలు దీవెనలకు నిలయమని ఖమ్మం ఆర్ సీఎం బిషప్ సగిలి ప్రకాష్ అన్నారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన బోధించారు. క్రైస్తవులు బైబిల్ వాక్యార్చన చేసుకోవాలని దీని ద్వారా దేవుని యొక్క ఆశీర్వాదాలు పొందుతారని ఆర్థికంగా ఆధ్యాత్మికంగా బలపడి దేవునికి దగ్గరగా జీవిస్తూ ఉంటారని సమాజంలో అందరూ సమానమేనని ఒకరు నొకరు ప్రేమ సౌభ్రాతృత్వంతో జీవిస్తూ ఉండాలని ఈ సమాజం లో ఐక్యతతో ఉంటూ క్రీస్తు భగవంతుని ఆదర్శంగా తీసుకొని జీవిస్తూ ఉండాలని క్రైస్తవులను కోరారు. క్రైస్తవ సమాజం ఇతరులకు ఆదర్శవంతంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతీ యువకులు క్రైస్తవులు చర్చిలో ప్రార్థనలలో పాల్గొనడం ద్వారా విజ్ఞానం పెరుగుతూ క్రమశిక్షణతో మెలకువలతో సమాజానికి ఆదర్శవంతులుగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు వినయ్ కుమార్ రెడ్డి స్టీఫెన్, జేసురాజు, నరేష్, సురేష్ ,ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మతగురువులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సర్పంచ్ శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ నాయకులు తో పాటు కాంగ్రెస్ మాజీ సర్పంచ్ శిరసాని జమలయ్య ప్రస్తుత ఉపసర్పంచ్ నలజాల కిషోర్, తోపాటు కన్యా స్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు సంఘస్తులు యువతీ యువకులు మరియ దళ సభ్యులు సంఘస్తులు తోపాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.






## ఆసుపత్రి కార్మికుల నూతన కమిటీ

**కల్లూరు, మే 26, ప్రభాతవార్త:**



కల్లూరు లోని ఆసుపత్రి కార్మికుల నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా తోట రామాంజనేయులు, అధ్యక్షులుగా యామాల రాజు (మధిర), ఉపాధ్యక్షులుగా ఇనపనూరి కుమారి (సత్తుపల్లి) టి యోబు (సత్తుపల్లి) కుమారి (తిరుమలాయపాలెం), ప్రధాన కార్యదర్శిగా వంశీ (కల్లూరు), సహాయ కార్యదర్శి ఆనందరావు (తిరుమలాయపాలెం). ఇరుకులపాటి పద్మ (సత్తుపల్లి), కార్యవర్గ సభ్యులుగా రమాదేవి, సత్యవతి (కల్లూరు), తులసి (సత్తుపల్లి), యశోద సుజాత రాజశేఖర్ మధిర, చైతన్య తిరుమలయపాలెం లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు, వంశీ ,మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ ,స్వీపర్స్, సూపర్వైజర్, సమస్యలు పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలను కనీస వేతనం 26,000 ఇవ్వాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని వారు పేర్కొన్నారు.

## కనగాలను పరామర్శించిన సండ్ర

**పెనుబల్లి, మే 26, ప్రభాతవార్త :**



హైదరాబాద్ లో శస్త్ర చికిత్స చేయించుకొని ఖమ్మం తమ నివాసానికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు ను మంగళవారం సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా సండ్ర ఆపరేషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకొని కొద్ది రోజులు విశ్రాంతి తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఆరోగ్యం తక్కువ సమయంలో కుదుట పడాలని పార్టీ కార్యాకలాపాల్లో మరల చురుగ్గా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరామర్శలో కందిమళ్ల బంజర పార్టీ అధ్యక్షులు కృష్ణ, సండ్ర యువ సేన నాయకులు సురేష్, కల్లూరు మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు పాలేపు రామారావు, రెడ్డి గూడెం మాజీ సర్పంచ్ కోటి రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ దాత పెడకంటి రామకృష్ణకు కృతజ్ఞతలు

**కల్లూరు, మే 26, ప్రభాతవార్త:**

వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు కల్లూరు బస్టాండ్ లో ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో కల్లూరు మున్సిపాలిటీ 18 వ వార్డ్ కౌన్సిలర్, న్యూ ప్రతాప్ ల్యాబ్ డిజిటల్ ఎక్సరే అధినేత పెడకంటి రామకృష్ణ మంగళవారం ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజ్జిగ దాత పెడకంటి రామకృష్ణ కి మరియు వారి కుటుంబ సభ్యులకు టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరఫున, కల్లూరు ప్రజల తరఫున ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.



# వివోఏలకు కనీస వేతనం రూ.20,000లకు పెంచాలి

## బీఆర్ఎస్ మండల నాయకులు

**తిరుమలాయపాలెం, మే 26 (ప్రభాత వార్త):**

పేద ప్రజలకు బ్యాంకు రుణాలు ఇప్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న వివోఏల జీవితాలు మాత్రం చీకట్లో మగ్గుతున్నాయని బీఆర్ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనుంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏలకు కనీస వేతనం రూ.20,000లకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే 18వ తేదీ నుండి వివోఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మంగళవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని మోన దీక్ష చేస్తూ వివోఏలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్న వివోఏలు అత్యంత దుర్భర జీవితం గడుపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందడంలో వివోఏల పాత్ర కీలకమని, ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో వారిని భాగస్వాములను చేస్తూ కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటోందని ఆయన విమర్శించారు.





వెంటనే ప్రభుత్వం స్పందించి వివోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం రూ.20,000లు పెంచి నేరుగా వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని, 57 ఏళ్ల దాటిన వివోఏలకు పెన్షన్లు, ఉద్యోగ భద్రత, బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వివోఏలకు, వారి కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వివోఏల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ మద్దతు ఇస్తుందని ధనుంజయ్ స్పష్టం చేశారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఫోన్‌లో వివోఏలకు సంఘీభావం తెలిపారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించి వేతనాలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మంత్రులు స్పందించి వివోఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు రెడ్డిమల్ల నరేందర్, పగిడిపల్లి బాబు, బిల్లగిరి వెంకటేశ్వర్లు, తొర్రికొండ వెంకటనారాయణ, గంటా కృష్ణ, గుగ్గిళ్ళ అశోక్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి వజ్జిపొంగు వీరన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం, వివోఏల జేఏసీ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, గుగ్గిళ్ల ఉమా, మండాది కళమ్మ, పోలూరి విజయలక్ష్మి, బొడ్డు కుసుమ, మాధురి, మేకల కృష్ణవేణి, ధనలక్ష్మి, మెట్టు స్వరూపరాణి, గుంతేటి విజయ కుమారి, కవిత, కుమారి, రమణ, పద్మ, సామినేని కరుణ, సుజాత, మంజుల, జయ, గోపోజు ఉపేంద్ర, సీహెచ్ జ్యోతి, షేక్ జానీ బేగం, సువర్ణ, ఉష, ఇందిర, రాంబాయి, శ్రావణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.




# ప్రశ్నించినందుకు డ్రైవర్ అశోక్‌పై వేటు.!

**తిరుమలాయపాలెం, మే 26 (ప్రభాత వార్త):**



రైతుల సమస్యలపై ప్రశ్నించిన జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల నుంచి తొలగించడం దారుణమని బీఆర్ఎస్ రాజారాం గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఇది ప్రశ్నించే గొంతును నొక్కేసే ప్రయత్నం. రైతుల గోడు వినిపించినందుకు ఉద్యోగం తీయడం కక్షపూరితం. డ్రైవర్ అశోక్ సమస్యను వెంటనే మా మండల, జిల్లా నాయకత్వం, పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తాం. అశోక్ కుటుంబానికి గ్రామ బీఆర్ఎస్ శ్రేణులంతా అండగా ఉంటాం" అని బాలకృష్ణ తెలిపారు. "అశోక్‌కు ఇచ్చిన రిమూవల్ లెటర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తాం. ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం తగదు. మా ప్రభుత్వంలో మాపై విమర్శలు చేసిన వారిని కూడా ఇబ్బంది పెట్టలేదు. ప్రభుత్వం పునరాలోచించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

# వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**నేలకొండపల్లి, మే 26**

వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి లోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు తమ సమస్యల పరిష్కారం కోరుతూ గత ఐదు రోజులుగా వివోఏలు చేపట్టిన నిరవధిక దీక్షలకు సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పగిడి కత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల



ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివోఏలు భాగస్వామ్యం కావడంతోపాటు మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు. వివోఏల శ్రమకు తగిన వేతనాలు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో కుటుంబ పరంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్నికలకు ముందు వివోఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం వివోఏలు చేపట్టే ప్రతి ఉద్యమంలో తమ సంపూర్ణ సంఘీభావం, మద్దతు ప్రకటిస్తూ అండగా ఉంటామన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కెవి రామిరెడ్డి, ఉన్నారు. ఈ నిరవధిక దీక్షలో పాల్గొన్న వారిలో గుత్తికొండ రాణి, విజయలక్ష్మి, మంకెనపల్లి శైలజ, శ్రీలక్ష్మి, బాజ వనజ, లక్ష్మి, సామ్రాజ్యం, కృష్ణకుమారి, కూచిపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

# భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

**తిరుమలాయపాలెం, మే 26 (ప్రభాత వార్త):**



మండల పరిధిలోని హస్నాబాద్, జూపేడ గ్రామాల్లో మహిళా సంఘాల వీఓ భవనాల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఐకేపీ నిధులతో నిర్మించనున్న ఈ భవనాలతో గ్రామీణ మహిళలకు శాశ్వత సమావేశ వేదిక ఏర్పడనుంది. హస్నాబాద్ గ్రామంలో వీఓ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కొప్పూరు పద్మసతీరెడ్డి, జూపేడ గ్రామంలో సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం కొరకు స్థలంలో ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

సర్పంచులు మాట్లాడుతూ, మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి, పొదుపు, రుణ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి సొంత భవనం ఎంతో అవసరమని అన్నారు. ఇన్నాళ్లు సమావేశాలకు సరైన వసతి లేక ఇబ్బంది పడుతున్నారని, భవన నిర్మాణం పూర్తయితే ఆ సమస్య తీరుతుందని తెలిపారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఐకేపీ ఏపీఎం, సీసీలు, గ్రామ వీఓఏలు, మహిళా సంఘాల నాయకులు, స్థానిక బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ సభ లేకుండానే బందెలదొడ్డిని మాయం.!

**తిరుమలాయపాలెం, మే 26 (ప్రభాత వార్త):**

రఘునాథపాలెం సర్పంచ్ ఏకపక్ష పోకడలతో గ్రామం అట్టుడికిపోతోంది. పూర్వీకుల కాలం నుంచి రైతుల పంటలకు కాపుగా నిలిచిన బందెలదొడ్డిని గ్రామ సభ జరపకుండా, ప్రజల అభిప్రాయం తీసుకోకుండా రహస్యంగా గ్రామ సమైక్య భవనానికి కేటాయించడంపై గ్రామస్తులు భగ్గుమంటున్నారు. గత డిసెంబరులో ఎన్నికైన పాలకవర్గం సర్పంచ్ చెప్పిందే వేదం అన్నట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. గ్రామపంచాయతీలో ఏ పని చేపట్టాలన్నా గ్రామ సభ జరిపి, తీర్మానం చేసిన తర్వాతనే మొదలుపెట్టాలి. కానీ ఇక్కడ సర్పంచ్ చట్టాన్ని కాలరాస్తూ స్వంత నిర్ణయాలతో చెలరేగిపోతున్నారు. స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం కొత్త భవనాలు మంజూరు చేయగా, రఘునాథపాలెంలో చారిత్రక ప్రాధాన్యం ఉన్న బందెలదొడ్డి స్థలాన్ని ఎవరికీ చెప్పకుండా ఆక్రమించారు. పంటలను మేసిన పశువులను బంధించి, నష్టపోయిన రైతుకు న్యాయం చేసే ఈ బందెలదొడ్డి వ్యవస్థ తరతరాలుగా కొనసాగుతోంది. అలాంటి కీలక స్థలాన్ని ఒక్క కలం పోటుతో సమైక్య భవనానికి రాసిచ్చారు. ప్రస్తుతం ఆ స్థలంలో పాత గోడలు



కూల్చివేశారు. వందేళ్లనాటి చెట్లను నరికివేశారు. నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ సభ తీర్మానం లేకుండా, ప్రజల ఆమోదం లేకుండా జరుగుతున్న ఈ అక్రమంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించాలని, సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# లాలూ ని పరామర్శించిన తాటి

**దమ్మపేట రూరల్ మే 26 ప్రభాతవార్త**

:దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామానికి చెందిన సోయం లాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలై కోమాలోకి వెళ్లారు. ఖమ్మం ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న లాలూ ని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ:25000/వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని సూచించారు. డాక్టర్లతో మాట్లాడి లాలు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సూచించారు.

# వివో ఏల సమ్మెకు బిజెపి మద్దతు

**దమ్మపేట రూరల్ మే 26 ప్రభాతవార్త**

:తమ డిమాండ్ లు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట వివో ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మండల బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. కొన్ని రోజులుగా వివో ఏలు నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం గాని అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని గాలికి వదిలేశారని,గత ప్రభుత్వం బిఆర్ఎస్ పాలించిన విధంగానే కాంగ్రెస్ పార్టీ పాలన ఉందన్నారు. వివో ఏల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కి గడ్డు పరిస్థితి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు వెంకటేశ్వర్ రావు, తంబళ్ల రవి, ఉడతనేని విశ్వేశ్వరరావు,గుడా ముత్యాలరావు,దొడ్డ సతీష్,కారం రత్నకుమారి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ

**దమ్మపేట రూరల్ మే 26 ప్రభాతవార్త**

:రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని శాసనసభ్యులు జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. మంగళవారం రైతులకు సబ్సిడీతో కూడిన పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, పంట దిగుబడుల్లో నేల ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు భూసార ఆరోగ్య పరిరక్షణ, రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు లక్ష్యం గా ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను అందిస్తోందని తెలిపారు. పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా భూసార ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవా ల్సిన చర్యలపై రైతులకు విస్తృత అవగాహన ఉండాలన్నారు. భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట పంటలు ఎంతో దోహదపడతాయన్నారు. రైతులందరూ భూసార పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తూ జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం అందిస్తున్న 50 శాతం సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పచ్చిరొట్ట విత్తనాల ప్రాముఖ్య తపై విస్తృత అవగాహన కల్పించి, విత్తనాల పంపిణీని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# కోర్టు కేసు నడుస్తుండగానే పట్టా..

**కన్నీటి పర్యంతమైన బాధితురాలు**

**డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన భూమిలోనే నన్ను పరాయివారిలా చూస్తున్నారు" అంటూ జక్కుల పూలమ్మ ఆవేదన**

**హైకోర్టు సూచనలు పక్కనపెట్టి ఏకపక్ష చర్యలపై ఆరోపణలు**

**పూర్తి విచారణ జరిపి పట్టా రద్దు చేయాలని అధికారులకు వేడుకోలు**



**ఇల్లందు, మే 26, ప్రభాతవార్త**

సుదిమళ్ళ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 339లో గల 5.03 ఎకరాల భూమి వివాదం కొత్త మలుపు తిరిగింది. కోర్టులో కేసు కొనసాగుతుండగానే పట్టా జారీ చేయడంపై బాధితురాలు జక్కుల పూలమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారులను ఆశ్రయించారు. “డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన భూమిలోనే నన్ను పరాయివారిలా చూస్తున్నారు” అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.

మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడిన పూలమ్మ, తాను ఎవరికి చెందిన భూమిని ఆక్రమించలేదని, చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమిపైనే సాగు చేస్తూ వస్తున్నానని తెలిపారు. 2000 సంవత్సరం నుంచే ఆ భూమిని కౌలుకు చేసుకుంటూ సాగు చేస్తున్నానని, 2015లో అదే భూమిని ఎకరానికి రూ.4.60 లక్షల చొప్పున మొత్తం రూ.23,34,500లకు కొనుగోలు చేశానని వెల్లడించారు. మిగిలిన మొత్తం 2016లో వడ్డీతో సహా చెల్లించి బాండ్ పేపర్లు రాయించుకున్నట్లు వివరించారు.

**'కొన్న వాళ్లే కేసులు పెట్టారు'**

తనకు భూమి అమ్మిన వారే తరువాత భద్రాచలం మొబైల్ కోర్టును ఆశ్రయించి ఆర్డర్ తెచ్చుకున్నారని, దీనిపై తాను హైకోర్టును ఆశ్రయించగా మొబైల్ కోర్టు ఆదేశాలు రద్దయ్యాయని తెలిపారు. అయినప్పటికీ వివాదం ఆగలేదని, మొదట కేసు వేసిన వ్యక్తి మరణించడంతో అతని కుటుంబ సభ్యులు మరో వ్యక్తి పేరుతో మళ్లీ కేసు పెట్టారని ఆరోపించారు.

**'హైకోర్టు ఆదేశాలు అమలు కాలేదు'**

భూమిపై వాస్తవ ఆధిపత్యం ఎవరిదో పూర్తిగా పరిశీలించి, గ్రామసభ నిర్వహించి నివేదికలు సమర్పించాలని హైకోర్టు స్పష్టంగా సూచించినప్పటికీ, అప్పటి తహసీల్దార్ ఎలాంటి విచారణ







చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించారని పూలమ్మ ఆరోపించారు. “గ్రామసభ పెట్టలేదు.. పంచనామా చేయలేదు.. నా వాదన వినకుండానే పట్టా చేశారు” అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**'నోటీసులు ఇవ్వకుండా దూరం పెట్టారు'**

తనకు కోర్టు నుంచి ఎలాంటి నోటీసులు అందకుండా కావాలనే తప్పుడు చిరునామా ఇచ్చారని, అందువల్ల కేసుల సమాచారం తనకు తెలియలేదని పూలమ్మ వాపోయారు. నోటీసులు వచ్చి ఉంటే నేనే కోర్టుకు వెళ్లి నా వాదన వినిపించుకునేదాన్ని” అని తెలిపారు.

**'కోర్టు తీర్పు రాకముందే పట్టా ఎందుకు చేశారో**

2020 నుంచే కోర్టులో కేసులు కొనసాగుతున్నప్పటికీ, తుది తీర్పు వెలువడకముందే 2026 ఫిబ్రవరిలో పట్టా జారీ చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని ఆమె ప్రశ్నించారు. కోర్టులో కేసు నడుస్తున్నప్పుడు అధికారులకు ఇంత తొందర ఎందుకు వచ్చింది?.. పూర్తి విచారణ లేకుండా ఎలా పట్టా చేశారు?” అంటూ నిలదీశారు.

**పూర్తి విచారణ జరిపి న్యాయం చేయాలి**

జిల్లా కలెక్టర్, ఆర్డీవో, స్థానిక తహసీల్దార్ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి, కోర్టు విచారణ కొనసాగుతున్న సమయంలో జారీ చేసిన పట్టాను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని జక్కుల పూలమ్మ వేడుకున్నారు. “నేను కొనుగోలు చేసిన భూమి నాకు దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాలి” అంటూ ఆమె కన్నీటి పర్యంతమై వేడుకున్నారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రాంతీయ పీ.ఎఫ్ కమిషనర్ శ్రీనివాస్**

**ఖమ్మం మే 26, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు మే 27న (బుధవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు “నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం లలిత జ్యూవెలరీ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించబడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.



## ఎండ నుంచి జర భద్రం

**అధికారులు, సిబ్బంది రక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలి**

**నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, మే 26 ప్రభాతవార్త**

జిల్లాలోని రహదారులపై, పెట్రోలింగ్, గస్తీ ఇతర విధులను నిర్వహించు అధికారులు, సిబ్బంది వేసవికాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందడానికి తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... విధులు నిర్వహించు సిబ్బంది సమ్మర్ కిట్లను క్యారీ చేయాలని డిహైడ్రేషన్కు గురికాకుండా తరచుగా మంచినీటిని తీసుకుంటూ ఉండాలని ప్రజా సేవతో పాటు ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్త వహించాలి అని సూచనలు చేశారు. అదేవిధంగా రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకునే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భద్రత ఏర్పాట్లును చూడాలని, పశువుల అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్టుల వద్ద గస్తీ పెంచాలని సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకుని సమగ్ర దర్యాప్తు చేసి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆది నారాయణ, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి,కరుణాకర్, ప్రతాప్, ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ శిక్షణతో రాణిస్తున్న పోలీస్ పిల్లలు**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**



జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 23,24 తేదీల్లో నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 11,13 జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2026 సింగిల్స్, డబుల్స్ పోటీలలో ప్రతిభ చూపి 12వ యోనెక్స్ సన్‌రైజ్ తెలంగాణ రాష్ట్ర సీనియర్, సబ్‌జూనియర్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లకు అర్హత సాధించిన క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రాష్ట్ర డీజీపీ నూతనంగా ప్రారంభించిన పోలీస్ స్పోర్ట్స్ కంప్లెక్స్ లో బ్యాడ్మింటన్ శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది పిల్లలుఇస్లావత్ కీర్తిష్, వి.నిశాంత్, శ్రీ మేధాన్షా,( మనోజ్, రోహిత్ సీనియర్ విభాగం, కోచ్‌లు ) జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ లో ప్రతిభ చూపటం అభినందనీయమన్నారు. క్రీడలు యువతలో క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. బ్యాడ్మింటన్ వంటి క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించి క్రీడల్లో రాణిస్తున్న పోలీస్ స్పోర్ట్స్ కంప్లెక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.